# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి : 02, సంచిక : 149, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) సోమవారం - 18 - ఆగష్టు - 2025


## ఆపరేషన్ సిందూర్‌లో 13 మంది పాక్ సైనికుల హతం..




- మూడు నెలల తర్వాత ఒప్పుకున్న పాకిస్థాన్
- 'ఆపరేషన్ సిందూర్' దాడులపై మౌనం వీడిన పాక్
- వైమానిక దాడుల్లో భారీ నష్టం వాటిల్లినట్లు పరోక్ష అంగీకారం
- చనిపోయిన సైనికులకు మరణానంతర శౌర్య పతకాలు ప్రదానం



## కేటాయింపులు జరిగాకే.. మిగులు జలాల అంశంపై చర్చ

రాహుల్ గాంధీ ప్రధాని అవుతారు

భవిష్యత్‌లో ఏపీలో కూడా కాంగ్రెస్ బలపడుతుంది

తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నదే నీటి హక్కుల కోసమే

మా ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయిన తర్వాత మిగులు జలాలుంటే వాడుకోవచ్చు.

విశాఖ: భవిష్యత్‌లో ఏపీలో కూడా కాంగ్రెస్ బలపడుతుందని, రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విశాఖలో నిర్వహించిన 'స్టాప్ ఓట్ చోరీ' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల మధ్య నీటి వివాదంపై స్పందించారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నదే నీటి హక్కుల కోసమని, రాష్ట్రంలో ప్రాజెక్టులు పూర్తయ్యి కేటాయింపులు జరిగాకే మిగులు

# బీహార్‌లో ఓట్లు దోచుకునేందుకు చూస్తున్నారు



ఢిల్లీ: బీహార్‌లో ఓట్ల చోరీ జరిగిందని మరోసారి స్పష్టం చేశారు ఏఐసీసీ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ. బీహార్‌లో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ద్వారా ఉన్న ఓటర్లను తొలగించి కొత్త వారిని చేర్చి అక్రమంగా గెలవాలని చూస్తున్నారని మండిపడ్డారు. అన్ని రాష్ట్రాల లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని, దేశం ఎక్కడ ఓట్ల చోరీ జరిగినా అడ్డుకుంటామని రాహుల్ గాంధీ హెచ్చరించారు. బీజేపీ నేతలు ప్రెస్‌మీట్ పెడితే ఈసీ అఫిడవిట్ అడగలేదని, తాను ప్రెస్‌మీట్ పెడితే అఫిడవిట్ ఈసీ అడుగుతోందని విమర్శించారు. ఓటర్ల డేటాను అడిగినా ఈసీ ఇంతవరకూ ఇవ్వలేదని ధ్వజమెత్తారు రాహుల్. మీ ఓట్లను దొంగిలించి.. ఎన్నికల్లో గెలిచి దేశ సంపదను సంపన్నులకు అందిస్తున్నారని మండిపడ్డారు. బీహార్‌లో చేస్తున్న ఎస్ఐఆర్ అసలు రంగు బయటపెడతామని రాహుల్ హెచ్చరించారు. కాగా, బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు రెండు నెలల ముందు ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. శుక్రవారం( ఆగస్టు 15వ తేదీ) మరోసారి విచారించిన సుప్రీంకోర్టు.. ఎన్నికల సంఘం ఏదైతే ఓటర్లను తొలగించామని చెప్పిందో.. ఆ 65లక్షలకు పైగా ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేసింది. అదే సమయంలో వారిని ఎందుకు తొలగించారో పేర్కొంటూ వివరణతో కూడిన ఆ లిస్టును పబ్లిక్‌లోకి తీసుకురావాలని పేర్కొంది ధర్మాసనం. ఈ అంశానికి సంబంధించి గురువారం(ఆగస్టు 14వ తేదీ) విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. 22 లక్షల మందిని చనిపోయారన్న కారణంతో తొలగించడాన్ని సైతం? ప్రశ్నించింది. బూత్ లెవెల్ స్థాయిలో దీనిని ఎందుకు బహిర్గతం చేయలేదని నిలదీసింది. పౌరుల హక్కు రాజకీయ పార్టీలపై ఆధారపడటం మాకు ఇష్టం లేదు' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. 'భారత ఎన్నికల కమిషన్ వాదనలను మేము

మిగతా..2లో

# అభివృద్ధిని చూసి కొందరు తట్టుకోలేకపోతున్నారు



ఢిల్లీ: అభివృద్ధి చెం[illegible] భారత్‌కు దిల్లీ ఓ నమూనాగా తీర్చి దిద్దాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇందుకోసం గత 11 ఏళ్లుగా తమ ప్రభుత్వం అన్ని స్థాయిల్లో కృషి చేస్తోందన్నారు. దేశ రాజధానిలో సుమారు రూ.11వేల కోట్లతో నిర్మించిన రెండు ప్రధాన హైవే ప్రాజెక్టులను ప్రారంభించిన ఆయన.. వీటితో దిల్లీ, సమీప ప్రాంత ప్రజలకు ఈ రహదారులు ఎంతో సౌలభ్యంగా ఉంటాయన్నారు. "అధునాతన కనెక్టివిటీ పొందిన దిల్లీ ప్రజలకు అభినందనలు. ప్రపంచం భారత్‌పై ఓ అభిప్రాయానికి రావాలనుకున్నప్పుడు తొలుత దాని చూపు రాజధాని వైపు ఉంటుంది. అందుకే అభివృద్ధి చెందిన దేశానికి దిల్లీని ఓ నమూనాగా తయారు చేయాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం మన ప్రభుత్వం అనేక స్థాయిల్లో కృషి చేస్తోంది. గడిచిన 11 ఏళ్లలో దిల్లీ ఎన్‌సీఆర్‌లో ప్రయాణం సులభతరమైంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

### పార్టీలపై ఈసీ ఎలాంటి వివక్ష చూపదు - సీఈసీ

నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతోపాటు సమీప ప్రాంతాలకు ప్రయాణ సమయాన్ని తగ్గించే లక్ష్యంతో మౌలిక సదుపాయాలు సమకూరుస్తున్నా మని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ రెండు కొత్త ప్రాజెక్టులు పూర్తిగా అందుబాటులోకి వస్తే సోనిపత్, రోహ్‌తక్, బహదుర్‌గఢ్‌తోపాటు గురుగ్రామ్ నుంచి ఐజీఐ ఎయిర్‌పోర్టు వరకు ప్రయాణం సులభమవుతుందన్నారు. అంతకుముందు రోహిణి ప్రాంతంలో మెగా రోడ్ షో నిర్వహించిన మోదీ.. ప్రాజెక్టు పనుల గురించి సమీక్ష జరిపారు.




## పవన్ కల్యాణ్ ను 'పొలిటికల్ తుఫాన్'గా అభివర్ణించిన రజనీకాంత్

రజనీకాంత్ కెరీర్ కు 50 ఏళ్లు

శుభాకాంక్షలు తెలియజేసిన పవన్ కల్యాణ్

నా ప్రియమైన సోదరుడు అంటూ తలైవా రిప్లయ్

## జగన్ దేశాన్ని అవమానించారు... జాతికి క్షమాపణ చెప్పాలి



నారా లోకేశ్

- జగన్ పై నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు
- స్వాతంత్ర్య దినోత్సవాన జాతీయ జెండాను ఎగరేయలేదని ఆరోపణ
- ఇది స్వాతంత్ర్య సమరయోధులను అవమానించడమేనని వ్యాఖ్య
- జగన్ అహంకారంతోనే ఇలా ప్రవర్తించారని ధ్వజం



## నిర్మాణ రంగంలో స్వదేశీ వస్తువులనే వాడాలి

- "ఇప్పటికే హైదరాబాద్.. ఐటీ, ఫార్మా రంగాల్లో దూసుకెళ్తోంది
- నిర్మాణ రంగ వ్యాపారులు ఇళ్ల నిర్మాణ నాణ్యతలో రాజీ పడొద్దు
- నగరంలో నిర్మాణ రంగం ఊపందుకుంటుంది
- వినియోగదారుల ప్రయోజనాల మేరకు నిర్మాణరంగ సంస్థలు పనిచేయాలి

# ఫ్యూచర్ సిటీకి భవిష్యత్తు లేదు..

## రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలన్నదే రేవంత్ ఆకాంక్ష



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పదే పదే చెబుతున్న ఊహాజనిత ఫ్యూచర్ సిటీకి భవిష్యత్తు లేదని, తన కుటుంబ సభ్యుల ప్రయోజనాల కోసం హైదరాబాద్ ఫార్మాసిటీ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలన్న రేవంత్ రెడ్డి ఆకాంక్ష నెరవేరదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. తెలంగాణ ఫార్మా సిటీ భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి విజన్ లేని నాయకుడని,

మిగతా..2లో

# దేశంలో ఓట్ చోరీ వ్యవహారం దుమారం



ఢిల్లీ: దేశంలో ఓట్ చోరీ వ్యవహారం దుమారం రేపుతోంది. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఓటర్ల సవరణ అంశంతోపాటు.. ఎన్నికల నిర్వహణపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓటర్ జాబితా అంతా డొల్లతనమనీ విమర్శిస్తూ ఈ మధ్య ప్రెస్ కాన్ఫరెన్స్‌లు, ప్రజెంటేషన్లు, వీడియోలతో రాహుల్‌గాంధీ ఎన్నికల సంఘంపై పలు ఆరోపణలు చేశారు. ఓట్లను దొంగిలిస్తున్నారని.. ఈసీ తమకు డిజిటల్ కాపీ ఇవ్వడం లేదనీ ఆరోపించారు. ఆధారాలు చూపాలనీ, ప్రమాణపత్రం ఇవ్వాలని ఈసీ ఛాలెంజ్ చేసినా.. రాహుల్ ఈ వ్యాఖ్యలపై వెనక్కి తగ్గడం లేదు. ఈ క్రమంలోనే.. భారత ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ తోపాటు.. ఎన్నికల సంఘం పై అసత్య ప్రచారం చేస్తున్నారంటూ మండిపడింది.. వారంతా భారత రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారంటూ పేర్కొంది. రాహుల్ గాంధీ నేతృత్వంలోని ప్రతిపక్షాలు ఓట్ చోరీ, ఎస్ఐఆర్ గురించి చేస్తున్న వ్యాఖ్యలపై ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) జ్ఞానేష్ కుమార్ స్పందించారు.. ఆదివారం ఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన

మిగతా..2లో

## ఉపరాష్ట్రపతి ఎన్నికపై అధికార బీజేపీ దృష్టి



- బీజేపీ కీలక సమావేశం..
- ఉపరాష్ట్రపతి రేసులో రాజ్‌నాథ్, లక్ష్మణ్..
- ఆగస్టు 4న ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ ఆకస్మికంగా రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

## జమ్మూకశ్మీర్‌లో మళ్లీ జల ప్రళయం.. కథువాలో నలుగురు బలి



- ఆకస్మిక వరదలతో ఓ గ్రామానికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు కట్
- రైల్వే ట్రాక్, జాతీయ రహదారి ధ్వంసం
- సహాయక చర్యలు ముమ్మరం చేసిన అధికార యంత్రాంగం

## బంగాళాఖాతంలో వాయుగుండం... ఏపీఎస్డీఎంఏ అలర్ట్




బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం వాయుగుండంగా బలపడే అవకాశం

మంగళవారం ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా మధ్య తీరం దాటే సూచన

### శాంతిభద్రతల పరిరక్షణలో
### ప్రజలకు పోలీసులు అండగా ఉంటారు
## ఏ ఎస్ పి జావళి ఆల్ఫోన్స్




నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏ.ఎస్.పి జావళి ఆల్ఫోన్స్ సూచనలతో నంద్యాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బైయటిపేట నందు మరియు నంద్యాల 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సబ్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ ఆధ్వర్యంలో దేవనగర్ నందు ఆదివారం తెల్లవారుజామున ఏకకాలంలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా అనుమానితుల ఇల్లు, అనుమానిత వ్యక్తులు, రౌడీ షీటర్లు నేరచరిత్ర గల వారి ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం అనుమానితులు, నేరచరిత్ర గలవారు, రౌడీషీటర్లు ఏదైనా నేరాలలో పాల్గొంటున్నారని అనుమానంతో వారి వేలిముద్రలను మొబైల్ సిస్టం చెక్ డివైస్ ద్వారా పరిశీలించారు.ఈ సందర్భంగా శాంతిభద్రతలకు భంగం కలిగించిన, నేరాలలో పాల్గొన్న ,చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో అనగా గంజాయి, అక్రమ మద్యం, నాటుసారా, మట్కా, జూదం మొదలగు వాటికి సంబంధించిన కార్యకలాపాలలో పాల్గొంటే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి ,3 టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ , ఇతర సబ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## 69వ వార్షికోత్సవ దినోత్సవం
## మానసిక వికలాంగులకు పాలు పండ్లు పంపిణీ ...



ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ 69 వార్షికోత్సవ దినోత్సవం సందర్భంగా యర్రగొండపాలెం పట్టణంలోని స్థానిక మాచర్ల సెంటర్ లోగల సన్ జోయ్ మానసిక వికలాంగుల అశ్రమంలో మానసిక వికలాగుంగులకు బ్లెడ్లు ,పాలు ,పండ్లు బియ్యం లను ఏపిడబ్యుజే యర్రగొండపాలెం నియోజక వర్గ అధ్యక్షులు కాకర్ల నరసింహారావు ఆధ్వర్యంలో పంపీణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రిక యూనియన్ రంగంలో జర్నలిస్టుల సమస్యలకోసం జర్నలిస్టుల చట్టాలు తీసుకురావడంలో ప్రభుత్వాలపై పోరాడుతూ నిరంతరం జర్నలిస్టులకోసం ఉద్యమిస్తుందని ఒక్క ఏపీడబ్యుజే అని అన్నారు. అదేవిధంగా ప్రస్తుత ప్రభుత్వాలు జర్నలిస్టులపై ఒత్తిడి తెస్తున్నారన్నారని అందువలన జర్నలిస్టుల పేరుతో ఎన్నిసంఘులున్న ఒక్క ఏపిడబ్యుజే మాత్రమే జర్నలిస్టులకు భరోసా కల్పిస్తుందని తెలిపారు, ఈకార్యక్రమంలో అంజిరెడ్డి, షేక్ షరీఫ్, షేక్ రియాజ్, షేక్ బాష, షేక్ వలీ, కోటీ తదితరులు పాల్గొన్నారు.”

## అయినాబత్తిన ఓణీల వేడుకలో మాజీ ఎమ్మెల్యే కదిరి



పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): ఒంగోలు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు మాజీ చైర్మన్ అయినాబత్తిన ఘనశ్యామ్ సోదరుడు ఎన్నారై బాలకృష్ణ కుమార్తె నిత్య సంతోషి ఓణీల వేడుక ,కుమారుడు శివ ఆదిత్య పంచల వేడుక ఒంగోలులో జరిగింది .ఈ సంధర్భంగా మాజీ ఎమ్మెల్యే ,విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు ,అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చందు శ్రీనివాస్ లు ఆదివారం వారి నివాస గృహానికి వెళ్లి కలిశారు .ఈ సంధర్భంగా కదిరి బాబురావు, చందు శ్రీనివాస్ లకు పుష్ప గుచ్చాలు అందజేసి శాలువాలతో సత్కరించారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన..
## మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): ఒంగోలు పట్టణానికి చెందిన ప్రముఖ ఇంజనీర్ లింగిశెట్టి శ్రీనివాసరావు గారి కుమార్తె పావని సాయిచందు ల వివాహ వేడుక ఆదివారం ఒంగోలులోని పి.ఎ.జి కన్వెన్షన్ హాల్ లో జరిగింది. ఈ వివాహ వేడుకలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చందు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ శ్రావణి వెంకటేశ్వర్లు, విజయ గౌరీ, పట్నం తిరుపతయ్య, నిమ్మల శ్రీనివాసులు, తోట రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధనెంకుల వారి పెళ్ళిసందడికి హాజరైన ఇంచార్జి దద్దాల



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): సీయస్ పురం మండలం పెదరాజుపాలెంలో ధనెంకుల నాగేశ్వరావు - వెంకటలక్ష్మమ్మ గార్ల కుమారుడు నాగశివ వెడ్స్ గురులక్ష్మీ ల పెళ్ళిసందడికి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీర్వదించిన కనిగిరి వైయస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్. ఈ పెళ్ళిసందడిలో పాలుగుల్ల మల్లికార్జున రెడ్డి, భువనగిరి వెంకటయ్య,బైరెడ్డి తిరుపతిరెడ్డి,సర్పంచ్ పందిల్ల నాగమణి,ధనెంకుల నాగేంద్ర బాబు, దనెంకుల నాగేశ్వర రావు,మితికాల గురవయ్య, జొన్నకోతల నరేష్,రామిసెట్టి బాబు,ధనంకుల నాగార్జున,నాగం వెంకటస్వామి,చింతన బోయిన కొండయ్య,దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి,దుగ్గిరెడ్డి జైరెడ్డి,సిద్దు వెంకటరెడ్డి ,పులి మాల్యాద్రి రెడ్డి,ఆవుల భాస్కర్ రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,సైకం ఏడుకొండలు రెడ్డి,పల్నాటి భాస్కర్ రెడ్డి,గోడి నారాయణరెడ్డి బసవి చంద్రశేఖర్, బోగ్రాజు రమణయ్య,మన్నేపల్లి పెద్దన్న, మన్నేపల్లిరవి,పులి రామచంద్రారెడ్డి,ధనెంకుల వెంకటరాజు,యంబడి ప్రవీణ్, ధనంకుల వెంకటస్వామి, మీసాల వెంకటస్వామి, కందేర వెంకటేశ్వర్లు, కందెర వెంగయ్య, పందిళ్ళ పాపారావు, తెల్లదాల కొండయ్య, మేకల నాగార్జున, ధనికుల శ్రీనివాసులు, పోకల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని ఆశీర్వదించారు..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన... కదిరి పార్థసారథి



పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): ఉప్పలపాడు గ్రామానికి చెందిన సిఎస్ పురం మండలం సింగిల్ విండో అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట రెడ్డి గారి మేనకోడలు శ్రావణి వివాహ వేడుక శనివారం రాత్రి సిఎస్ పురం లోని ఆర్.యం.ఎస్ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ వివాహ వేడుకలో కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ%ఆ% కరస్పాండెంట్ కదిరి పార్థసారథి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరెడ్డి జయరెడ్డి, మాజీ ఎంపిటిసి మునగల నారాయణ రెడ్డి, గొను చంద్రశేఖర్ రెడ్డి,టి.లక్ష్మీ నారాయణ,రమణయ్య, వెంకట రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దేవరపల్లి కొయ్యలగూడెం
## జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం



ఏలూరు జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): ఏలూరు జిల్లా కొయ్యలగూడెం గ్రామ శివారు దేవరపల్లి తల్లాడ జాతీయ రహదారిపై అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం. గ్రామ శివారులో లారీ నిలిపి టైర్లు చెక్ చేస్తూ ఉండగా డ్రైవర్ క్లీనర్ మీదుగా దూసుకెళ్లిన లారీ. పాలకొల్లు నుండి కొబ్బరి బొండాల లోడుతో వెళుతున్న లారీ నిలిపి టైర్లు చెక్ చేస్తుండగా కలకత్తా నుండి హైదరాబాదు వైపు వెళుతున్న కెమికల్ లారీ డ్రైవర్ క్లీనర్ మీదగా దూసుకు వెళ్లడంతో నుజ్జు నుజ్జు అయిన మృతదేహాలు.గుర్తుపట్టలేనంతగా ఛిద్రమై రోడ్డుపై పడి ఉన్న డ్రైవర్ క్లీనర్ శరీర భాగాలు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలింపు. ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసిన ఎస్ఐ చంద్రశేఖర్.

### ప్రజా సమస్యలు పట్టించుకోని
### ఒక పంచాయితీ సెక్రటరీ పైన మంత్రి కొలుసు పార్థసారథి ఫైర్



జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): ఏలూరు జిల్లా ముసునూరు మండలం గోపవరం గ్రామంలో జరిగిన సంఘటన,నీళ్లు రావడం లేదు, బ్లీచింగ్ జల్లడం లేదు, పది సార్లు తిరిగిన సెక్రటరీ పట్టించుకోలేదు అని తన గోడు మంత్రి కొలుసు పార్థసారధికి వినిపించిన మహిళలు తక్షణమే మహిళలు ఇచ్చిన ఫిర్యాదు పై స్పందించిన మంత్రి తమాషా చేస్తున్నావా, నీ సంగతి చూస్తా అని సెక్రటరీ కి వార్నింగ్ ఇచ్చిన మంత్రి కొలుసు పార్థసాంధి.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో అన్నదానం.



నంద్యాల రిపోర్టర్ / మోహన్ (శుభోదయం న్యూస్ ): ఏపీడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పేద రోగులకు అన్నదానం అభినందనీయమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఫిరోజ్ అన్నారు.ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయుడబ్లుజె) వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని నంద్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా సర్వజన ఆసుపత్రిలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎపియుడబ్ల్యుజె జిల్లా గౌరవాధ్యక్షులు మారంరెడ్డి జనార్దన్ రెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధుబాబు, ఉస్మాన్ బాషా, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు చలంబాబు, సీనియర్ పాత్రికేయులు యం. వి. రమణారెడ్డిలతో పాటు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ ఏపీయుడబ్లుజె ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం అభినందనీయమని, జర్నలిస్టులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. 68 సంవత్సరాలు పూర్తి చేసుకుని 69వ వసంతంలోకి వెళుతున్న ఏపీయుడబ్లుజె సంఘానికి అభినందనలు తెలిపారు. ఎందరో సీనియర్ పాత్రికేయులు ఈ సంస్థలో ఉండడం వల్ల సంస్థ అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. జర్నలిస్టులకు నంద్యాల ప్రాంతంలో ఇంటి స్థలాలిచ్చే విషయాన్ని మంత్రి %చీవీణ% ఫరూక్ దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. ఎపియుడబ్లుజె నాయకులు మధు, చలం బాబు, జనార్ధన్ రెడ్డి, ఉస్మాన్ బాషాలు మాట్లాడుతూ ఏపీయూడబ్ల్యూజే సంస్థలో పనిచేయడం గర్వకారణమని, విలేకరుల అభివృద్ధికి తోడ్పాటు అందించే సంస్థ ఏపీడబ్ల్యూజే అని పేర్కొన్నారు. ఆగస్టు 17,1957 సంవత్సరంలో ఏపీయుడబ్లుజె ఆవిర్భవించిందని, అప్పటి నుండి ప్రతి ఏటా ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్నట్లు వివరించారు. జర్నలిస్టులకు అక్రిడేషన్లు, హెల్త్ కార్డులు, జర్నలిస్టులకు ఇంటి స్థలాలిచ్చి ఇళ్ళను నిర్మించి ఇవ్వాలని, జర్నలిస్టుల పిల్లలకు విద్యా సంస్థల్లో రాయితీలు ఇవ్వాలని తదితర సంక్షేమ పథకాల కోసం ఎపియుడబ్లుజె పోరాడుతుందని, అలాగే జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టం తేవాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఫిరోజ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎపియుడబ్లుజె నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బోగోలులో దళితుల ఆత్మగౌరవ సమావేశం



బిట్రగుంట, (శుభోదయం న్యూస్): బోగోలు మేజరు పంచాయితీ కూడలిలోని అంబేద్కర్ విగ్రహంవద్ద ఆదివారం రాజకీయపార్టీలకుఅతీతంగా దళితులపైఅగ్రవర్ణాలవారుచేస్తున్న దాడులనునిరసిస్తూ ఎస్సీ,ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో సమన్వయకమిటీసమావేశం నిర్వహించడంజరిగింది. ఈసందర్భంగా పలువురువక్తలుమాట్లాడుతూ ఈమధ్యకాలంలో అణగారినవర్గాలైన ఎస్సీ,ఎస్టీలపై బీసీవర్గాలు, అగ్రవర్ణాలవారిదాడులు ఎక్కువైపోయాయని, ప్రభుత్వంఎస్సీ,ఎస్టీ మైనారిటీలఅభివృద్ధికి



ఎన్నిచట్టాలుచేసినా,ఎన్ని సంక్షేమపథకాలుఅమలుచేసిన అడుగడుగునా విద్వేషాలురెచ్చగొట్టి దళితులను అణగదుకుతున్నారన్నారు. దళితులపైజరుగుతున్నదాడులను పార్టీలకతీతంగా అన్నిదళితసంఘాలు ముక్తకంఠంతో తీవ్రంగాఖండించాయి. పై కార్యక్రమంలోదళితనాయకులు జ్యోతి సోమశేఖరవరప్రసాద్, కొప్పోలు రఘు, ఇల్లు సాల్మన్, జువ్విగుంట బాబు, బత్తులరవిచంద్ర, బుర్రి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## : దుగ్గి రెడ్డి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న....
## ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి,
### యారవ శ్రీనివాసులు, చెరుకుపల్లి వెంకటరెడ్డి



పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): సిఎస్పురం మండలం సింగల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి మేనకోడలి శ్రావణి వివాహ వేడుకల్లో పాల్గొన్న కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మరియు కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమ శ్రీనివాసులు నూతన దంపతులు అయిన కాశీశ్వర రెడ్డి, శ్రావణి లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొబ్బిరి రమేష్, దుగ్గి రెడ్డి వారి కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## గోదా వారి వివాహ వేడుకల్లో ఉగ్ర నరసింహ రెడ్డి,
## యారవ శ్రీనివాసులు, పువ్వాడి వెంకటేశ్వర్లు



పామూరు, శుభోదయం న్యూస్: వివాహ వేడుకల్లో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, పాల్గొని ఆశీర్వదించారు.పామూరు మండలం ఇనిమెర్ల గ్రామానికి చెందిన గోదా మాలకొండారెడ్డి కుమారుడు మహేంద్ర రెడ్డి వివాహవేడుకలకు హాజరై నూతన వరుడిని ఆశీర్వదించారు. ఈ



కార్యక్రమంలో ఇనిమెర్ల గ్రామ సర్పంచ్ సిద్ధ మూర్తి లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మి నారాయణ రెడ్డి, దుగ్గిరెడ్డి జీవన్ రెడ్డి, లక్ష్మీ నరసాపురం ఎంపిటిసి బొల్లా నరసింహారావుచౌదరి, గ్రామ అధ్యక్షులు నల్లబోతుల వెంకటేశ్వర్లు, గాజులపల్లి కృష్ణారెడ్డి, గాజులపల్లి శ్రీహరి రెడ్డి, ఎర్రగుంట్ల తిరపతయ్య, టిడిపి మైనార్టీ సెల్ నాయకులు సయ్యద్ అమీర్ బాబు టిడిపి సీనియర్ నాయకుడుయారవ ప్రసాద్ రెడ్డి ఇన్నిమెర్ల టిడిపి నాయకులు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో
## పాల్గొన్న ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి



పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): చంద్రశేఖరపురం పట్టణానికి చెందిన సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి మేనకోడలు అయినా శ్రావణి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు తదుపరి సంగిశెట్టి ప్రసాద్ కుమారుడైన సునీల్ వివాహ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం పామూరు పట్టణంలోని అంకాలమ్మ వీధిలో ఈర్ల రమేష్ కుమారుడు నవీన్ వివాహ వేడుకల్లో పాల్గొని



నవీన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కర్ణ శ్రీనివాసులు వివాహ వేడుకల్లో పాల్గొని శ్రీనివాసులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు తదుపరి చెన్నుబోయిన చంద్రకళ వివాహ వేడుకల్లో పాల్గొని చంద్రకళను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోయిన రాయుడు, ఊస శ్రీనివాసులు, సంగిశెట్టి శ్రీనివాసులు, జై రామ్, సన్నీ, నక్క బోయిన వెంకట్రావు, శీలం గురునాథం, తదితరులు పాల్గొన్నారు.

## బోలిగొర్ల వారి వివాహ వేడుకల్లో ఏఎంసీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు



పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం తూర్పు కట్ట క్రింద పల్లి గ్రామంలో బొలిగొర్ల శ్రీనివాసులు ధర్మపత్ని పద్మ గారి కుమారుని వివాహ కార్యక్రమంలో పాల్గొన్న కనిగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు కట్టకందపల్లి తెలుగుదేశం గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు చాట్ల జకరయ్య, తెలుగు యువత అధ్యక్షుడు ఎగటిల మోహన్ రావు, తెలుగు రైతు అధ్యక్షుడు నాగిశెట్టి రత్తయ్య, నాగిశెట్టి రమేష్, పంచాయతీ వార్డు నెంబర్ చాట్ల యేసు రత్నం, తదితరులు పాల్గొన్నారు.

## విట్ యూనివర్సిటీ వెల్లూరు పట్టా పొందిన పెరుగు విష్ణువర్ధన్



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలో విశ్వ విందు పరిషత్ చైర్మన్ పెరుగు వెంకటయ్య కుమారుడు పెరుగు విష్ణువర్ధన్ విట్ యూనివర్సిటీ వేలూరు మెయిన్ బ్రాంచ్ నందు బీటెక్ (సైబర్ సెక్యూరిటీ బ్రాంచ్ నందు) 8.90సిజిపిఏ పాయింట్ల స్కోర్ తో పట్టా పొందినాడు.. తల్లిదండ్రులు ఎంతో సంతోష్ వ్యక్తాన్ని తెలియజేశారు.

## వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి మండల నాయకులు



జిల్లా బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ (శివారెడ్డి శుభోదయం న్యూస్ ): కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోని రేకలకుంట గ్రామంలో ఈరోజు ఓబిల్ల వారి వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన టిడిపి మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ యల్లటూరు సాంబశివరెడ్డి ,టిడిపి మండల యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి, సుధాకర్, లగసాని గంగరాజు, యర్రంపల్లి ఓబులరెడ్డి,నాగయ్య, రమేష్ నాయుడు, ఓబులరెడ్డి, మస్తాన్, శివయాదవ్, పెరుగు నాగేంద్ర, నాయక్, వెంటేశు, గుజ్జు రామాంజనేయులు చంద్ర ఓబులనాయుడు తదితరులు పాల్గొనడం జరిగింది.

# వృద్ధురాలిపై దాడి



తొట్టంబేడు, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): మానవత్వ విలువల మరిచి వృద్ధురాలు అని కూడా చూడకుండా ఒక ఉన్మాది పైసాచికంగా దాడికి పాల్పడిన ఘటన మండలంలోని చేమూరు పంచాయితీ హరిజనవాడలో శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. బాధితురాలు బంధువులు తెలిపిన వివరాల మేరకు గాలి వెంకటమ్మకు కుమారుడు గురవయ్య, కోడలు పార్వతమ్మ ఉన్నారు. కొడుకు, కోడలు ఈ మధ్యకాలంలో గొడవలు పడుతుండటంతో కోడలు పార్వతమ్మ రెండు రోజులుగా కనపడకపోవడంతో కోడలి తమ్ముడు ఉపేంద్ర శనివారం సాయంత్రం వెంకటమ్మ ఇంటి వద్దకు వచ్చి మంచం మీద పడుకుని నిద్రిస్తున్న ఆమెను వృద్ధురాలు అని కూడా చూడకుండా దాడి చేయడం జరిగిందని తెలిపారు. ఆమె ఆరోగ్యం పరిస్థితి బాగోక పోవడంతో ఆమెను వెంటనే వారి బంధువులు శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఇదే విషయం మీద తొట్టంబేడు మండలం ఎస్సై బలరాం ను వివరణ కోరగా గాలి వెంకటమ్మ మీద దాడి జరిగినట్లు ఫిర్యాదు అందిందని కేసును పరిశీలిస్తున్నామని తెలిపారు. వృద్ధురాలిపై పైసాచికంగా దాడి చేసిన వ్యక్తిని చట్టపరంగా శిక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అభివృద్ధి పనులు అడ్డుకుంటే కఠిన చర్యలు - అటవీ శాఖ అధికారి లోకేష్



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): ఇనగలూరు ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని భూములు రిజర్వ్ ఫారెస్ట్ కు చెందిన భూములని, పట్టాలు ఇచ్చే హక్కు ఎవరికీ లేదని ఈ భూముల్లో అటవీ శాఖ చేపట్టే అభివృద్ధి పనులు అడ్డుకుంటే కఠిన చర్యలు తప్పవని శ్రీకాళహస్తి ఫారెస్ట్ అధికారి లోకేష్ అన్నారు,శ్రీకాళహస్తి ఫారెస్ట్ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు,ఫారెస్ట్ రేంజర్ లోకేష్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి అటవీ శాఖ పరిధిలోని ఇలగనూరు ఫారెస్ట్ రేంజ్ భూములు 608 ఎకరాలు రిజ్వర్ ఫారెస్ట్ కింద ఉన్నాయని, భాకరాపేట హైవే కోసం భూసేకరణ కోసం 4 0ఎకరాలు ప్రభుత్వం సేకరించడంలో భాగంగా ఇక్కడ భూములను 90 ఎకరాల్లో అభివృద్ధి చేయడానికి ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఈ మేరకు ఇనగలూరు పరిధిలోని 50ఎకరాల్లో డెవలప్మెంట్ చేయడానికి పనులు చేపడుతుంటే సింహాచలం గ్రామ రైతులు అభ్యంతరాలు చెప్తున్నారు అని తెలిపారు.వీటిపై హైకోర్టులో కూడా కేసులు నడిచాయని హైకోర్టు కూడా రిజర్వ్ ఫారెస్ట్ అని పేర్కొన్నట్లు తెలిపారు. ఈ భూములు ఫారెస్ట్ కింద ఉన్న దృశ్య రెవెన్యూ అధికారులకు పట్టాలు ఇచ్చే అధికారం లేదని తెలిపారు.గ్రామస్తులు ఈ విషయాన్ని గుర్తించి భూముల్లో చేసే అభివృద్ధి పనులు అడ్డుకుంటే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికే ఐదు మంది రైతులపై కేసు నమోదు అయినట్లు వివరించారు. గ్రామస్తులు పనులు అడ్డుకోవద్దని తమ డీకేటి పట్టాల క్యాన్సిల్ అయినట్టు గుర్తించి ఫారెస్ట్ అధికారులకు సహకరించాలని కోరారు.

## క్రీడలతో శారీరక మానసిక దృఢత్వం

### బొల్లినేని జగన్నాథం నాయుడు



శ్రీకాళహస్తి,రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): క్రీడల ద్వారా శారీరక మానసిక దృఢత్వం పొందవచ్చని బొల్లినేని జగన్నాథం నాయుడు అన్నారు,ఉమ్మడి చిత్తూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా సీనియర్ మహిళా భాగంలో ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నారు.మహిళా డిగ్రీ కళాశాల మైదానంలో క్రీడాకారులకు వ్యాయామ ఉపాధ్యాయులు క్రాంతి కుమార్ కోచింగ్ ఇస్తున్నారు,కోచింగ్ తీసుకుంటున్న క్రీడాకారులను చిత్తూరు జిల్లా బాల్ బ్యాట్మింటన్ చైర్మన్ బొల్లినేని జగన్నాథం నాయుడు క్యాంపును పరిశీలించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక దృఢత్వానికి దోహదపడతాయని ఉద్యోగరీత్యా అవకాశాలు ఉంటాయని మరీ ముఖ్యంగా మహిళలు అన్ని రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉండాలని తెలియజేశారు. ఈ కోచింగ్ క్యాంపులో ఉన్నటువంటి క్రీడాకారుణిలు రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి వెళ్లాలని సూచించారు, ఈ కార్యక్రమములో చిత్తూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సిహెచ్ వెంకటస్వామి,వ్యాయామ ఉపాధ్యాయులు క్రాంతికుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు

## కాలభైరవుడికి విశేష పూజలు మొక్కులు చెల్లించిన ఎం.సుబ్బయ్య



శ్రీకాళహస్తి,రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): పాండిచ్చేరి పీఠాధిపతులు గణేష్ అయ్యంగార్ వారి శివాలయంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల.వెంకట సుధీర్ రెడ్డి 2024 ఎన్నికలలో అఖండ మెజార్టీతో గెలిస్తే కాలభైరవుడికి విశేష పూజలు, హెూమాలు చేయిస్తామని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్య మొక్కుకున్నారు, శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా మొక్కుబడిని ఆదివారం పాండిచ్చేరిలో గణేష్ అయ్యంగార్ పీఠాధిపతుల ద్వారా కాలభైరవుడికి విశేష హెూమములు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

## ముక్కంటి సేవలో గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి గుజరాత్ హైకోర్టు చీఫ్ జడ్జ్ సునీత అగర్వాల్ కుటుంబ సభ్యులతో ఆదివారం దర్శనార్థం విచ్చేశారు.వారిని దేవస్థానం అధికారులు స్వాగతం పలికారు.రాహు కేతు పూజ,దర్శన ఏర్పాటు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద ఆలయ వేద పండితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## బీసీ నాయకుడు ఉప్పాల మురళి గౌడ్ నాయకత్వం కోసం పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు



బాపట్ల, శుభోదయం న్యూస్: ఎబాపట్లలో ఉప్పాల మురళి గౌడ్ నిరంతరం ప్రజాసేవకు అంకితమైన మహోన్నతమైన వ్యక్తి ప్రజలకు అవసరమని బాపట్ల పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి అభినందించారు ఈ సందర్భంగా బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పల మురళి గౌడ్ మాట్లాడుతూ పుట్టిందే ప్రజల కోసం అయితే చివరిదాకా మంచి చేయడానికి సిద్ధంగా ఉన్నామని కుల మతాల కతీతంగా అందరితో సన్నిహితంగా ఉంటూ నా ప్రయాణం కొనసాగుతుందని ప్రత్యేకంగా పాస్టర్లు ప్రార్థన చేసి నన్ను దీవించడం నా పూర్వజన్మ సుకృతం అని మతాలు మాకు సమానమేనని ఏ మతాన్ని విమర్శించిన సహించేది లేదని ఈ సందర్భంగా ఉప్పాల మురళి గౌడ్ తెలియజేశారు.

## మా గ్రామ దేవత పలాలమ్మ తల్లి దీవెనలు అందరికీ ఉండాలి ఉప్పాల కృష్ణమూర్తి



బాపట్ల జిల్లా, శుభోదయం న్యూస్: కర్లపాలెం మండలం బుద్ధం గ్రామంకు విచ్చేసిన జై గౌడ ఉద్యమ రాష్ట్ర అధ్యక్షులు చిట్టి బొమ్మ కిషోర్ గౌడ్ కి ఘన స్వాగతం పలికి పలికి ఘనంగా సన్మానించిన పలాలమ్మ తల్లి గుడి పూజారి ఉప్పాల కృష్ణమూర్తి ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమ నాయకులు కులమాతాలకతీతంగా అందరు పాల్గొన్నారు,

## ఆర్.ఎం.పి డాక్టర్ ల ఆత్మీయ సమ్మేళనం



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): ఎంజీఎం హాస్పిటల్ నందు ఆదివారం ఆర్ఎంపీ డాక్టర్ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సమ్మేళనంలో శ్రీకాళహస్తి,తొట్టంబెడు, కే వి బి పురం,నాయుడుపేట. వరదయ్యపాలెం, సూళ్లూరుపేట, ఏర్పేడు, బుచ్చినాయుడు కండ్రిగ మండలాల నుండి దాదాపు 150 మంది ఆర్ఎంపీ డాక్టర్లు పాల్గొన్నారు,వారు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం శ్రీకాళహస్తి ఎంజీఎం హాస్పిటల్స్ ఆవరణలో జరిగే ఈ ఆత్మీయ సమ్మేళనం ఎన్నో విషయాలు తెలుసుకున్నామని, ప్రతీ ఒక్కరు ఒకరికొకరు స్నేహ భావంతో మెలుగుతూ పేదలకు ఎలా వైద్య సేవలు చేయాలి అనే ఎన్నో విషయాల గురించి చర్చించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం నిర్వహించిన ఎంజీఎం హాస్పిటల్ డైరెక్టర్ గుండ్లూరు మయూర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు

## నూతన హిందుస్థాన్ పెట్రోల్ బంక్ ప్రారంభం



మంచిర్యాల (శుభోదయం న్యూస్) ఆగస్టు 17 : బెల్లంపల్లి నియోజకవర్గం కన్నెపల్లి మండలంలోని నూతన పోలీసు స్టేషన్ పక్కన హిందుస్థాన్ పెట్రోల్ బంక్ ని ప్రారంభించిన బెల్లంపల్లి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాధవరపు నర్సింగరావు,కాంగ్రెస్ పార్టీ కన్నెపల్లి మండల అధ్యక్షుడు పప్పుల రామాంజనేయ, ఎస్సై భాస్కరరావు లతో పాటు బంకు యాజమాన్యం ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ఓడ్డెటి హనుమంతు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీహరి,యూత్ కాంగ్రెస్ బెల్లంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఏల్పుల రోహిత్,నాయకులు బట్టు శ్రీనివాస్ ,శ్రీధర్,వెంకటేష్,లక్ష్మణ్,మల్లేష్,రాకేష్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో ఘనంగా ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి జన్మదిన వేడుకలు



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 17:- మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మాజీ తాజా మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి ఒకరికోకరు పంచుకొని మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి 63వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోజు ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి జన్మదినం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుభాష్ రెడ్డి ఆయన కుటుంబం చల్లగా ఉండాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలియపరచారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ బాదె చంద్రం,సుధాకర్ రెడ్డి,కన్నాపురం కృష్ణా గౌడ్,చింతల రాములు,డాకి శ్రీనివాస్,సిద్దారెడ్డి లంబాడి శ్రీనివాస్ మంగ్యనాయక్ ఓద్ది స్వామి హస్నోద్దీన్,నీల రాజు,మద్దెల రమేష్ పుల్కం నాగర్జున పాతూరి సాయి గావు పరమేశ్వర్ సురేష్ నాయక్ నవాత్ మహేష్ నాగార్జున చేపూరి సిద్ధరాములు చందు తదితరులు పాల్గొన్నారు.

# తొనిగండ్ల హనుమాన్ దేవాలయంలో పూజలు చేసిన బిఆర్ఎస్ నాయకులు



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 17:- మెదక్ జిల్లా రామాయంపేట మండలం తొనిగండ్ల గ్రామంలో ఆదివారం మాజీ ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కెసిఆర్ రాజకీయ కార్యదర్శి,మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి 63వ జన్మదినం పురస్కరించుకొని తొనిగండ్ల గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కొత్త రాజేందర్ గుప్తా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 14 సంవత్సరాలు కేసీఆర్ వెంట ఉండి పోరాటం చేసిన నాయకుడు సుభాష్ రెడ్డి అని,తెలంగాణ పునర్నిర్మానంలో భాగంగా 10 సంవత్సరాలు బీఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్సీగా ప్రజలకు ఎన్నో సేవలు అందించిన శేరి సుభాష్ రెడ్డి ఆయురారోగ్యాలతో కలకాలం జీవించాలని ఆ భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్త రాజేందర్ గుప్తా,బనప్పగారి నర్సారెడ్డి,బిక్షపతి,సుధాకర్ రెడ్డి మల్లేశం,శేఖర్,రాజు,భాస్కర్ రెడ్డి, నాగరాజు,అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభం



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్),ఆగస్టు 17: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని ఆరో వార్డ్ లోని అరవెల్లి కాలనీలో భూగర్భ డ్రైనేజ్ లైన్ రాయల్ ఎన్క్లేవ్ కాలనీలో తుఫాను నీటి కాలువ( స్టోమ్ వాటర్ డ్రెయిన్ న్ కన్స్ట్రక్షన్) నిర్మాణ పనులను కంటోన్మెంట్ బోర్డ్ నిధులు రూ. 40 లక్షలతో కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్, ఎమ్మెల్యే శ్రీ గణేష్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బానుక నర్మదమాట్లాడుతూ.. వర్షకాలం కొంచం తగ్గుముఖం పట్టగానే వర్షం కారణంగా కంటోన్మెంట్ లోని కాలనీ లో దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తు పూర్తి స్థాయిలో చేపడతామన్నారు. అదే విధంగా రానున్న రోజుల్లో పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కృషి వల్ల కంటోన్మెంట్ కు రానున్న రూపాయలు 303 కోట్ల నిధులతో కంటోన్మెంట్ ను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ గారు,బాణాల శ్రీనివాస్ రెడ్డి గారు,ముప్పిడి మధుకర్, బిజెపి వార్డ్ అధ్యక్షులు ప్రతీక్ జైన్,అజయ్ గౌడ్,స్వరూప,భారతి, బీజేపీ నాయకులు, కాలనీ వాసులు చంద్ర ప్రకాష్, జయగౌడ్,ప్రసాద్,వేణుగోపాల్ రెడ్డి,సురేష్, జ్ఞానేశ్వర్, రవి, సెల్వరాజ్,శ్రీరామ్,కన్నాబి రామ్,హర్ష,శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

### ప్రత్యేక పూజలు చేసిన యాదవ సంఘం నాయకులు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మటి శివకుమార్ (శుభోదయం న్యూస్),ఆగస్టు 17: శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా వివిధ యాదవ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిగే శ్రీనివాస్ యాదవ్, కంటోన్మెంట్ అధ్యక్షుడు కుర్రే శివ యాదవ్, సింహ యాదవ్, ఎడ్ల కిరణ్ గంగనబోయిన రవి యాదవ్,బైకని శ్రీశైలం యాదవ్, వీరేందర్ యాదవ్, సాయి కుమార్ యాదవ్, మరియు యాదవ కుల బంధువులు పాల్గొనీ ప్రత్యేక పూజలు చేశారు.

## రామగుండం రైల్వే స్టేషన్ గుట్టపై బోనాల జాతర

### బంగారు పోచమ్మ తల్లి బోనాల జాతర నిర్వాహకులు తాజా, మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ పర్యవేక్షణలో



రామగుండం మండలం, రిపోర్టర్- (శుభోదయం న్యూస్): రామగుండం రైల్వే స్టేషన్ ప్రాంతంలో గుట్టపై కొలువై ఉన్న " శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ తల్లి సహిత శ్రీశ్రీశ్రీ బంగారు పోచమ్మ తల్లి" వారి "ఎదురుకొలుపు", "బోనాల జాతర" కన్నుల పండుగగా జరిగింది. ప్రతి ఏట శ్రావణమాసంలో జరుపుకునే 'బోనాల జాతర' ను తేది: 17/08/2025, ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులు బోనాలతొ కుటుంబ సమేతంగా తరలి వచ్చి ఈ సారి " శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ తల్లి సహిత శ్రీశ్రీశ్రీ బంగారు పోచమ్మ తల్లి" ని "ఎదురుకొలుపు"లొ ప్రత్యేకంగా కొలచి, బోనాలను, మొక్కులను చెల్లించుకొని, ఘనంగా జరుపుకోవడం జరిగింది. రామగుండం రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాలలోని శివాజీనగర్, భారత్ నగర్,



రహమత్ నగర్, నూర్ నగర్, ఎస్టి కాలనీ, ఆదర్శ్ నగర్, రైల్వే కాలని మరియు అక్బర్ నగర్ చెందిన భక్తులు డప్పు చప్పులతో, నృత్యాలు చేస్తు తల్లిని దర్శించుకోవడం జరిగింది. "శ్రీశ్రీశ్రీ బంగారు పోచమ్మ తల్లి బోనాల జాతర" నిర్వాహకులు ,తాజా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ పర్యవేక్షణలొ జరిగిన ఈ కార్యక్రమంలొ సభ్యులు కలవేని మల్లేశం, కోరబోయిన సాంబయ్య, మడక లింగమూర్తి, లతొ పాటు తంబాడి శంకర్, చెలికాని రవి, మూడెడ్ల సమ్మయ్య, బదావత్.శివ, కె. భాగ్యలక్ష్మి, జి. కనకలక్ష్మి, కె.శాంత, స్వరూప, కె.ప్రియాంక మరియు సి.హెచ్.అవినాష్, సి.హెచ్. మహేష్, జి అక్షయ, ఎ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### పర్యావరణ పరిరక్షణ కొరకై

## మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ నిరంతరం కృషి

### మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా

### బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్



రామగుండం మండలం, రిపోర్టర్ -(శుభోదయం న్యూస్):పర్యావరణ పరిరక్షణ కొరకై నిరంతరం కృషి చేస్తూ విత్తన గణపతి ని పంపిణి చేస్తున్న మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ కి రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ కృతజ్ఞతలు తెలిపారు. అదివారం ఎన్టీపీసీ లో హరిత సెన బాధ్యులు విత్తన గణపతులను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రామగుండం నియోజకవర్గం కాలుష్య రహితంగా ఉండాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారం కార్యక్రమం లో లక్షలాది మొక్కలు నాటడం జరిగిందని, అదే విదంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేన లో భాగంగా వేలాది మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. ఒక యజ్ఞం లా సంతోష్ కుమార్ పర్యావరణ పరిరక్షణకై కృషి చెయ్యడం బావి తరాలకు ఎంతో ఉపయోగం అన్నారు. ప్రతీ ఒక్కరు మట్టి గణపతి, విత్తన గణపతి ని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని రామగుండం నియోజకవర్గ ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ డిప్యుటీ మేయర్ అభిషేక్ రావు, హరిత సేన రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్, చెప్యాల రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెలు ఉన్నాయి కానీ... మందు దొరకని పల్లెలు మాత్రం ఒక్కటి లేదు

పాపన్నపేట ఆగస్టు 17 (శుభోదయం న్యూస్): తాగేందుకు బుక్కెడు నీరు లేని పల్లెలు ఉన్నాయి. కానీ మందు దొరకని పల్లెలు మాత్రం ఒక్కటి లేదు. పల్లెల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది. పల్లెలు, మారుమూల గ్రామాలు మత్తులో జోగుతున్నాయి. గ్రామాలు, తండాల్లో పుట్టగొడుగుల బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అనేక మంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కుటుంబాలు వీధి పాలవుతున్నాయి. పాపన్నపేట మండల కేంద్రంతో సహా గ్రామాల్లో బహిరంగంగానే బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. అనుమతి పొందిన వైన్ షాపుల నుంచే వందల సంఖ్యలో మద్యం బాటిల్లు బెల్టు దుకాణాలకు తరలిస్తున్నట్లు నిఘావర్గాలు పేర్కొంటున్నాయి. సంబంధిత ఎక్సైజ్ శాఖ అనుసంధానంలో, బెల్టు దుకాణాల నిర్వహణకు ప్రోత్సాహం ఉందని విమర్శలు వెలువెత్తుతున్నాయి. గ్రామాలు తండాల్లో బెల్ట్ షాపులు కొనసాగుతూ ప్రజలు మత్తులో చిత్తవుతున్నా.. నిరోధించాల్సిన సంబంధిత శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు. ఓవైపు గుడుంబా మానేసిన వారికి ప్రభుత్వం స్వయం ఉపాధి మార్గాలతో జీవన ఉపాధి కల్పిస్తుంటే మరోవైపు బెల్ట్ షాపులు పల్లె ప్రజలను మత్తులో ముంచెత్తుతున్నాయి. కానీ ఆబ్కారీ శాఖ అధికారులు మాత్రం కన్నెత్తి కూడా చూడటం లేదు. మండలంలోని వైన్ షాప్ నిర్వాహకులు బెల్ట్ షాపులకు మందు విక్రయించేందుకే అధిక ప్రయారిటీ ఇస్తున్నారు. కస్టమర్స్ కు నేరుగా అమ్మితే ఎమ్మార్పీ వస్తుంది. అదే బెల్ట్ షాప్ కు అమ్మితే ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధర వస్తుందని వైన్స్ యాజమాన్యం వచ్చిన మద్యం వచ్చినట్టు బెల్ట్ షాప్ లకు సరఫరా చేస్తున్నారూ సంబంధిత ఎక్సైజ్ అధికారులు మాత్రం పట్టించుకోవడం కానీ ప్రజలు ఆవేదన వ్యక్తం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఈ మురికి నీళ్లకు దారి ఎటు కలెక్టర్ ఆదేశాలు బేఖాదర్ పట్టించుకోని గ్రామపంచాయతీ కార్యదర్శి




పాపన్నపేట ఆగస్టు 17 (శుభోదయం న్యూస్): మురుగు నీటితో బేజారవుతున్న స్థానికులు పాపన్నపేట పాతూర్ కాలనీవాసులు కొంతకాలంగా మురుగు నీటితో బేజారవుతున్నారు. నెలల తరబడి మురుగు నీరు ముందుకు సాగకపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. తరచూ పిల్లలు పెద్దలు అనారోగ్యానికి గురవుతున్నారు. దీంతో విష జ్వరాలు ప్రభులే ప్రమాదం ఉందని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. నెల రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు కాలనీ వర్షపు నీటి మడుగులో కూరుకుపోయింది. దీంతో కాలనీవాసుల రాకపోకలకు కూడా అంతరాయం ఏర్పడుతుంది. మురుగునీటి పారుదల వ్యవస్థ సక్రమంగా లేకపోవడం తో మురుగునీరు ముందుకు సాగడం లేదు. రహదారి నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ నిర్మించిన కల్వర్టు లో నుంచి మురుగునీరు ముందుకు సాగడం లేదు. వర్షం కురిసిన సందర్భాల్లోనే కొంతమేర వర్షపు నీరు మడుగు బయటకు దాటుతున్నప్పటికీ మిగతా సందర్భాల్లో కల్వర్టు దాటలేకపోతున్నాయి. కల్వర్టును మురుగునీటిపారుదలకు అనువుగా తీర్చిదిద్దాలని లేనిపక్షంలో కల్వర్టు కు సమాంతరంగా దాని పక్కలో నుంచి జేసీబీ సహాయంతో మరో కాలువ తవ్వించాలని కాలనీ వాసులు కోరుతున్నారు. ఇటీవల గ్రామ పంచాయతీ అధికారికి ఎన్నిసార్లు తెలిపిన పట్టించుకునే పాపాన పోలేదు మురికి నీరు వెళ్లే విధంగా తాత్కాలిక చర్యలు చేపట్టారు. ఈ సమస్య నుంచి తమకు శాశ్వత విముక్తి కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. వర్షపు నీటి పారుదలకు స్థానికంగా సరైన వ్యవస్థ లేకపోవడంతో లోతట్టు ప్రాంతంలో మురుగు నీరు చేరుతుంది. అధికారుల నిర్లక్ష్యంతో ఈ సమస్య మరింత తీవ్రమైనట్లు ఆరోపిస్తున్నారు. మురుగు నీటి కాలువ నిర్మాణంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం తో మురుగు నీరు ముందుకు సాగడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. మురుగునీటి చెరువుగా మారి కాలనీ వాసులకు సమస్య ఆత్మకంగా పరిణమించింది. క్రమంగా ఇక్కడి మడుగులో క్రిమి కీటకాలు, పాములకు నిలయం అవుతుంది. వాటితో సహవాసం చేయాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకుని మురుగునీరు తరలేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

### కొడుకును కోల్పోయిన

## తల్లికి అండగా సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆశ్రయం



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్): 5000/-ఆర్థిక సహాయం హైదరాబాద్ పల్స్ న్యూస్,గోవిందరావుపేట,ఆగస్టు 17 ఆదివారం రోజున వృద్ధాప్యంలో తల్లిని కంటికి రెప్పలా చూసుకుంటూ కాపాడాల్సిన కొడుకు చిన్న వయసులోనే మృతి చెందడంతో ఆ తల్లికి సిపిఎం పార్టీ అండగా నిలిచింది.సిపిఎం పార్టీ కార్యాలయంలో పది రోజులపాటు ఆశ్రమం ఇచ్చి అక్కున చేర్చుకుంది. ఆదివారం సిపిఎం పార్టీ గోవిందరావు పేట మండల కమిటీ ఆధ్వర్యంలో పసర గ్రామానికి చెందిన సలేంద్ర శ్రీనివాస్ మృతి చెందగా అతని తల్లి అనసూయమ్మకు దశదిన కర్మ కార్యక్రమాలకు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా ఆ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ హాజరై 5000 రూపాయలు సహాయం అందిం చడం జరిగింది. భవిష్యత్తులో ఆ కుటుంబానికి సిపిఎం పార్టీ అండగా ఉం టుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిల్ల చిట్టిబాబు,తుమ్మల వెంకటరెడ్డి,గొంధి రాజేష్,మండల కమిటీ సభ్యులు అంబాల మురళి, పంజాల శ్రీనివాస్ కడారి నాగరాజు, మంచాల కవిత, శ్రీరామోజు సువర్ణ, కందుల రాజేశ్వరి, పాల్గొన్నారు.

### సర్వాయి పాపన్న

## స్ఫూర్తితో కల్లుగీత కార్మికుల హక్కులకై పోరాటాలు చేస్తాం

### ట్యాంక్ బండ్ పైన పాపన్న విగ్రహం తక్షణమే ఏర్పాటు చేయాలి



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్): సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా పండ్ల ఫలాలు పంపిణీ హైదరాబాద్ పల్స్ న్యూస్,ములుగు, ఆగస్టు 17 ఆదివారం రోజున జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు ప్రభుత్వాన్ని కోరారు. పాపన్న జయంతిని పురస్కరించుకొని ములుగు ప్రభుత్వ హాస్పిటల్ లో పండ్లు పంపిణి చేయడం జరిగింది.ఈ సంద ర్భంగా గుండెబోయిన రవిగౌడ్ బుర్ర శ్రీని వాస్ గౌడ్ లు మాట్లా డుతూ ములుగు జిల్లా కేంద్రంలో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ప్రభుత్వం తక్షణమే ఏర్పాటు చేయాలని జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయాలని ఈ సందర్భంగా మంత్రి సీతక్కను కోరారు.ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ట్యాంక్బండ్ పై సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలనీ పెండింగ్ లో ఉన్న 13 కోట్ల రూపాయల ఎక్స్గ్రేషియాలు తక్షణమే విడుదల చేయాలని టాడి కార్పొరేషన్నిధులు పెంచాలని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఏజెన్సీ ఏరియాలో రబ్ చేసిన సొసైటీ లను పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్య క్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ ఉయ్యాల మధుకర్ గౌడ్,కునూరు సాగర్ గౌడ్,అబ్బాపురం మాజీ సర్పంచ్ కైరి మొగిలి గౌడ్, గుండె బోయిన శ్రీనివాస్ గౌడ్,బొమ్మ గాని రమేష్ గౌడ్,మోటు పోతులు రఘుపతి గౌడ్,మంద జనార్దన్ గౌడ్,గుట్ట మీది ముస లయ్య,ఆలయ ప్రచార కార్యదర్శి గుండమీదీ వెంకటే శ్వర్లు,పాల్గొన్నారు.

## నీల్వాయి ఎస్సై సురేష్ సస్పెండ్




మంచిర్యాల జిల్లా: (శుభోదయం న్యూస్) ఆగస్టు 17: నీల్వాయి పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ పేరిట పిలిచి ఓ వ్యక్తిని పోలీసులు చితకబాదిన ఘటన. వేమనపల్లి మండలంలోని సుంపుటం గ్రామానికి చెందిన దంపతులు గొడవపడ్డారనీ ఇరువురు నీల్వాయి పోలీసు స్టేషన్ కు వెళ్లగా అక్కడ భర్తను పోలీసులు చితకబాదినట్లు తెలిసింది కౌన్సెలింగ్ ఇచ్చి తిరిగి పంపించాల్సింది పోయి కొట్టడం ఏంటని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు, బాధితుడు తనకు జరిగిన అన్యాయం గురించి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు,బాధితుడు చేసిన ఫిర్యాదు మేరకు జైపూర్ ఏసీపీ పోలీస్ స్టేషన్ వెళ్ళి విచారణ జరిపించి నిన్న సాయంత్రం నీల్వాయి ఎస్సై సురేష్ ను సస్పెండ్ చేసిన ఉన్నత అధికారులు.

## భారతీయ జనతా పార్టీలో చేరిక




మంచిర్యాల జిల్లా (శుభోదయం న్యూస్)ఆగస్టు 17 : వేమనపల్లి మండలం ఈరోజు చెన్నూర్ పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ వేమనపల్లి మండల అధ్యక్షుడు ఏటా మధుకర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ సమక్షంలో నీల్వాయి మాజీ వార్డు సభ్యులు,బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు గురుండ్ల వసంత్ బీజేపీ పార్టీలో చేరారు, వీరికి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ గారు పార్టీ కండువా కప్పి పార్టీ లోనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు నీల్వాయి మాజీ వార్డు సభ్యులు కొప్పుల మధునయ్య గారు, మండల ప్రధాన కార్యదర్శి కొప్పుల చరణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

### కొమ్ముగూడెం గ్రామ నీట మునిగి పంట పొలాల

## రైతులకు నష్టపరిహారం అందించాలి బీజేపీ నాయకులు రఘునాథ్ వెరబెల్లి



మంచిర్యాల జిల్లా (శుభోదయం న్యూస్) ఆగస్టు 17: లక్షట్టిపెట్ మండలం కొమ్ము గూడెం గ్రామంలోని చెరువు గండి పడి దాదాపు 200 ఎకరాల పంట పొలాలు నీట మునిగి రైతులకు తీవ్ర నష్టం జరగడంతో ఈరోజు బీజేపీ నాయకులు రఘునాథ్ వెరబెల్లి గ్రామాన్ని సందర్శించి నీట మునిగిన పంటలను, చెరువును



పరిశీలించడం జరిగింది. ప్రభుత్వ నిర్లక్ష్యం వలన చెరువు క్రింద ఉన్న బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడంతో ప్రతి ఏడాది రైతులు వరద వలన తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టకుండా కాలయాపన చేస్తే ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర పాలనలో బ్రిడ్జి కోసం శంకుస్థాపన చేసి వదిలేశారని విమర్శించారు. నీట మునిగిన పంటలకు ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని రఘునాథ్ డిమాండ్ చేశారు.

## ఓట్ అధికార్ యాత్రను ప్రారంభించిన రాహుల్ గాంధీ



పాట్నా : బీహార్‌లో ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా చేపట్టిన ఓట్ అధికార్ యాత్రను లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆదివారం ప్రారంభించారు. బీహార్‌లోని సాసారం నగరంలో ప్రారంభోత్సవ సభలో ఆయన ప్రసంగించారు. భారత ఎన్నికల సంఘం (ఇసి) బిజెపితో కలిసి ఎన్నికల్లో ఓట్లను దొంగిలిస్తోందని ఇప్పుడు ప్రపంచ మొత్తానికి తెలుసునని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. బీహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరిట ఓట్ల తొలగింపు, చేర్పుల వంటి కుట్రలకు తెరలేపారని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లను దొంగిలించడానికి, వారి కుట్రలో విజయం సాధించడానికి ఇండియా బ్లాక్ అనుమతించబోదని అన్నారు. ఓట్ల చోరీ ఆరోపణలపై ఇసి తన నుండి అఫిడవిట్ కోరిందని, బిజెపి నేతలు కూడా ఇదే విధమైన వాదనలు చేస్తే, ఆ ప్రస్తావన తీసుకురాలేదని అన్నారు. బిజెపి,ఆర్ఎస్ఎస్‌లు రాజ్యాంగాన్ని దెబ్బతీసేందుకు యత్నిస్తున్నాయని మండిపడ్డారు. ఇది రాజ్యాంగాన్ని కాపాడటానికి జరుగుతున్న పోరాటమని అన్నారు. దేశవ్యాప్తంగా అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లను దొంగిలిస్తున్నారని, బీహార్‌లో ఓట్లను దొంగిలించడానికి ఎస్ఐఆర్ ద్వారా ఓటర్లను తొలగించి, చేర్చడమే వారి కుట్ర అని మండిపడ్డారు. బీహార్‌లో ఓట్ల చోరీకి వారిని అనుమతించబోమని అన్నారు. ప్రజల ఓటు హక్కును దొంగిలించేందుకు అనుమతించరని అన్నారు. లోక్‌సభలో ఇండియా బ్లాక్ సత్తా చాటిందని, మహారాష్ట్రలో ఎగ్జిట్ పోల్స్ సర్వేలోనూ ఇండియా బ్లాక్ విజయం సాధిస్తుందని చెప్పాయని, కానీ నాలుగు నెలల్లో కోటిమందికి పైగా ఓటర్లు చేరడంతో బిజెపి విజయం సాధించిందని అన్నారు. ఓటర్లను చేర్చిన నియోజకవర్గాల్లో బిజెపి విజయం సాధించిందని అన్నారు. ఒక అసెంబ్లీ నియోజకవర్గంలో లక్షకు పైగా ఓట్లు దొంగిలించబడ్డాయని కాంగ్రెస్ ఆధారాలతోసహా చూపామని, ఆ లోక్‌సభ స్థానంలో బిజెపి గెలిచిందని అన్నారు. ఇసిఐ ఏం చేస్తుందో, ఓట్లను ఎలా దొంగతనం చేస్తోందో ఇప్పుడు దేశం మొత్తానికి తెలుసునని అన్నారు. కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలో ఉన్నంత కాలం రాజ్యాంగానికి ముప్పు పొంచి ఉందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ప్రతిఒక్కరికీ ఓటు హక్కునిచ్చిందని, కానీ మోడీ ప్రభుత్వం ప్రజల ఓటు హక్కును లాక్కొనేందుకు యత్నిస్తోందని మండిపడ్డారు. ఆర్ఎస్ఎస్ స్వాతంత్ర్యానికి వ్యతిరేకంగా, మహాత్మాగాంధీకి వ్యతిరేకంగా ఉందని అన్నారు. రాజ్యాంగానికి కాపాడుకోవడానికి, ప్రజల ఓటు హక్కుని కాపాడుకునేందుకు పోరాడుతున్నామని, అందుకు ప్రజల సహకారం కావాలని అన్నారు. ఓట్ ఆధార్ యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో సిపిఐ(ఎం) నేత సుభాషిణీ అలి సహా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఆర్‌జెడి అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్, రాష్ట్ర అసెంబ్లీ ప్రతిపక్ష నేత తేజస్వీ యాదవ్, వికాస్ శీల్ ఇన్సాన్ పార్టీకి చెందిన ముఖేష్ సహానీ, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, సిపిఐ నేత పి.సందోష్ కుమార్‌లు పాల్గొన్నారు. ససారంలోని బిఐడిఎ గ్రౌండ్ నుండి 1300 కి.మీ యాత్ర ప్రారంభించారు. 16రోజుల తర్వాత, సెప్టెంబర్ 1న పాట్నాలో జరిగే ర్యాలీతో యాత్ర ముగియనుంది.

## గవర్నర్‌వి ప్రతిపక్షాల కంటే చౌకబారు రాజకీయాలు




చెన్నై : గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రతిపక్షం కంటే చవకబారు రాజకీయాలకు పాల్పడుతున్నారని తమిళనాడు సిఎం స్టాలిన్ మండిపడ్డారు. ఆదివారం ధర్మపురిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఎసిఎస్) కింద తక్షణ పంట రుణ పథకాన్ని ప్రారంభించారు. ఐదుగురు లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈపథకం కింద రుణం కోసం ఆన్‌లైన్‌లో పంపిన దరఖాస్తులను ప్రాసెస్ చేసి, అదే రోజు రైతుల ఖాతాల్లో రుణమొత్తాలను జమ చేస్తామని అన్నారు. 2026 ఎన్నికల కోసం ద్రవిడ మోడల్ 2.0ను ప్రవేశపెట్టినట్లు ప్రకటించారు. రాష్ట్రాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లేందుకు ఈ నమూనాను ప్రారంభించామని, మరోసారి తమిళనాడులో ద్రవిడ నమూనా ప్రభుత్వమే వస్తుందని స్పష్టం చేశారు. బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గణాంకాలతో గవర్నర్ తన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో తమిళనాడుపై పలు ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఆ ఆరోపణలను స్టాలిన్ ఖండించారు. ఇక్కడ ప్రవేశపెట్టిన వివిధ పథకాలతో తమిళనాడు ప్రస్తుతం ట్రెండ్ సెట్టర్‌గా నిలిచిందని, ఇతర రాష్ట్రాలు కూడా వాటిని అనుకరిస్తున్నాయని అన్నారు. తన ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న పలు పథకాలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. తమ పథకాలకు ప్రతినిధులు లబ్ధిదారులేనని అన్నారు. మహిళలకు ఖర్చులేకుండా బస్సు ప్రయాణం అందించాలనే ఉద్దేశంతో విదియల్ పాయం సర్వీసును ప్రవేశపెట్టానని అన్నారు. అయితే ఈ పథకంతో బస్సు సర్వీసుల సంఖ్య తగ్గుతుందని, బస్సు చార్జీలు పెంచుతారన్న అన్నాడిఎంకె నేతల విమర్శలను తిప్పికొట్టారు. మలిగర్ ఉరిమై తిట్టంతో మహిళలు రూ.50,000 వరకు ఆదా చేసుకునేందుకు వీలు కల్పించిందని అన్నారు. గవర్నర్ ఆర్.ఎన్.రవి డిఎంకె ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడంతో పాటు ప్రజల్లో భయం, ఆందోళనను పెంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రతిపక్షాలకు మించిన చవకబారు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆ వ్యక్తి గవర్నర్ బంగ్లాలో కూర్చుని ద్రవిడ నమూనాను, ద్రవిడ భాషను ఎగతాళి చేస్తూ, ఉనికిలో లేని తిరుక్కురల్‌ను తయారుచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ తమిళనాడులోనే ఉండాలని కోరుకుంటున్నానని, మన జీవన విధానంపై ఆయన నిరంతర దాడితో సంస్కృతి, భాష పట్ల మనకున్న ప్రేమ మరింత బలపడుతుందని అన్నారు. తమిళనాడులో మహిళలకు భద్రత లేదని, మహిళలపై నేరాలు పెరుగుతున్నాయని గవర్నర్ కనుగొన్నారని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వ సొంత జాతీయ నేర రికార్డుల డేటా ప్రకారం.. బిజెపి పాలిత ఉత్తరప్రదేశ్ దేశంలో మహిళలపై నేరాల జాబితాలో అగ్రస్థానంలో ఉందని అన్నారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుండి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను ఎలా ఆకర్షించామని గవర్నర్‌ను నిలదీశారు.

## జమ్ముకాశ్మీర్‌లో మరోసారి క్లౌడ్ బరెస్ట్ .. ఏడుగురు మృతి



న్యూఢిల్లీ : జమ్మూకాశ్మీర్‌లోని కథువా జిల్లాపై మరోసారి క్లౌడ్ బరెస్ట్ విరుచుకుపడింది. దీంతో ఏడుగురు మరణించగా, పలువురు గాయపడ్డారని అధికారులు ఆదివారం తెలిపారు. ఈ వారం జమ్మూకాశ్మీర్‌లోని కిష్త్వార్‌లో క్లౌడ్ బరెస్ట్ కారణంగా 50మందికి పైగా మరణించగా, 100మందికి పైగా గాయపడిన సంగతి తెలిసిందే. జాంగ్లోట్‌లోని ఒక గ్రామంలో శనివారం అర్ధరాత్రి క్లౌడ్‌బరెస్ట్‌తో మెరుపు వరదలు సంభవించాయి. జిల్లా వ్యాప్తంగా భారీ నుండి అతి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని కథువా జిల్లా సమాచార కేంద్రం హెచ్చరించింది. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని ఆదేశించింది. వరదల కారణంగా నదుల, వాగుల్లో నీటి ప్రవాహం వేగంగా పెరిగే అవకాశం ఉందని, వర్షాలకు కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉందని హెచ్చరించింది. 01922-238796 మరియు 9858034100 హెల్ప్‌లైన్ నెంబర్లను విడుదల చేసింది. భారీ వర్షపాతం కారణంగా నదుల్లో ప్రవాహం గణనీయంగా పెరిగిందని, ఉజ్ నది ప్రమాద హెచ్చరికకు దగ్గరగా ప్రవహిస్తోందని సంబంధిత అధికారులు తెలిపారు. ఈ తుపాను కారణంగా రైల్వేట్రాక్, జాతీయ రహదారి 44, పోలీస్ స్టేషన్ దెబ్బతిన్నాయని ఉధంపూర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. పోలీసులు, సైన్యం మరియు పారామిలటరీ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని ఎక్స్‌లో పేర్కొన్నారు. మృతులకు సంతాపం ప్రకటించారు. ఈ ఘటనపై జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా విచారం వ్యక్తం చేశారు. కథువా జిల్లాలో సహాయ రక్షణ మరియు తరలింపు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కథువాలోని జోద్‌ఖాడ్, జుతానాతో సహా అనేక ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడటం వలన ప్రాణనష్టం జరిగిందని అన్నారు. ఈ ప్రమాదంలో ఏడుగురు ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడ్డారని అన్నారు. వారికుటుంబాలకు సానుభూతి ప్రకటించారు.

# ఏ భాష నేర్చినా.. మాతృభాషను మరవద్దు



బతకడం కోసం మాతృభాష నేర్చుకోవాలి. బతుకుదెరువు కోసం ఇతర భాషలు నేర్చుకోవాలన్నది పెద్దల మాట. దాని అర్థం మాతృభాషని మరవమని కాదు, మాతృభాషను జీవితాంతం తలవమని. ప్రాంతాలవారీగా భాషలు వేరైనా భావం ఒక్కటే. మన మనసులోని భావాలను ఇతరులకు తెలియజేయడానికి భాష తప్పనిసరి. అందుకే ఇతర భాషలు నేర్చుకోవాలి కానీ మాతృభాషను మరవకూడదు. విదేశాలకు వెళ్లాలన్నా కూడా ఆయా దేశాలలో వాడుక భాష నేర్చుకోవడం తప్పనిసరి. విదేశంలో ఆ దేశ వాడుక భాష రాకపోతే మాటలు రాని మూగవాడిలా మారాల్సిందే. భాష ఎంత విచిత్రమైనదంటే కష్టపడి నేర్చుకుంటే వచ్చేది కాదు, ఇష్టపడి నేర్చుకుంటే వచ్చేది. అందుకే చాలామంది ఇతర భాషలను నేర్చుకోవాలనే కుతూహలం ఉంటుంది కానీ వారు సరైన మార్గాన్ని అనుసరించరు. అనుకోవటమే తప్ప ఆచరించరు. ఏ పనిలోనైనా మన నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలంటే, నిరంతర సాధన అవసరం. అందుకే నిరంతర సాధన చేసేవారే ఏదైనా నేర్చుకోగలుగుతారు. నేర్చుకోవాలనే తపన, సరైన ప్రణాళిక, క్రమశిక్షణ ఉంటే ఎన్ని భాషలైనా నేర్చుకోవచ్చు. అందుకు చక్కటి దృష్టాంతమే చెన్నైకి చెందిన మహమూద్ అక్రమ్ అద్భుత కథ! మహమూద్ అక్రమ్ కేవలం 19 ఏళ్ల వయసులోనే 400 భాషల్లో చదవడం, రాయడం, టైప్ చేయడం, 46 భాషల్లో అనర్గళంగా మాట్లాడగలగడం అతని ప్రతిభకు నిదర్శనం. అతి పిన్న వయస్కుడైన అక్రమ్ బహుభాషావేత్తగా ప్రపంచ రికార్డులు, ఎన్నో అవార్డులు సాధించారు.

400 భాషలు రాయడమేంటని ఆశ్చర్యపోతున్నారా! ఇది నిజం. ఇన్ని భాషలు ఎలా నేర్చుకోగలిగాడన్న సందేహం ప్రతి ఒక్కరికీ కలగక మానదు! అక్రమ్ తండ్రి షిల్పీ మోజిప్రియన్ ఉద్యోగం కారణంగా ఇజ్రాయెల్, స్పెయిన్ వంటి విదేశాలకు వెళ్ళవలసి వచ్చినప్పుడు మొదట్లో ఆయనకు భాష సరిగ్గా రాక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. అంతేకాకుండా కాగ్నిటివ్ సైకాలజీలో డాక్టరేట్ కలిగి ఉన్న షిల్పీ భాష లోపం కారణంగా ఎన్నో ఉద్యోగావకాశాలు కూడా కోల్పోవాల్సి వచ్చింది. ఆ తర్వాత షిల్పీ ఎలాగైనా భాష నేర్చుకోవాలనే దృఢ సంకల్పంతో, పక్కా ప్రణాళికతో ఒకటి రెండు కాదు ఏకంగా 16 భాషలు నేర్చుకోవడమే కాదు అనర్గళంగా మాట్లాడగలిగే నైపుణ్యం సాధించాడు. 16 భాషలు మాట్లాడే తన తండ్రి షిల్పీ మోజిప్రియన్ పర్యవేక్షణలో అక్రమ్‌కు నాలుగేళ్ల వయసులోనే భాషలపై అనురక్తి కలిగింది. అక్రమ్ తల్లిదండ్రులు తమ పుత్రునికి తమిళం, ఇంగ్లీషు అక్షరాలు నేర్పిస్తున్న సమయంలో అతని ప్రతిభను చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. అతను కేవలం ఆరు రోజుల్లో ఇంగ్లీష్ అక్షరాలపై పట్టు సాధించాడు. అంతేకాదు, సాధారణంగా తమిళ అక్షరాలు నేర్చుకోవడానికి కొన్ని నెలలు పడుతుంది కానీ అక్రమ్ మూడు వారాల్లో 299 తమిళ అక్షరాలను నేర్చుకోగలిగాడు. తన తండ్రి 16 భాషలు మాట్లాడుతుండగా తాను మాత్రం అంతకంటే ఎక్కువ భాషల్లో ప్రావీణ్యత సంపాదించాలనే దృఢ సంకల్పంతో ఆరేళ్ల వయసు వచ్చేసరికి తన తండ్రి పరిజ్ఞానాన్ని అధిగమించాడు. ఎవరికీ సాధ్యంకాని పురాతన తమిళ లిపిలను అవలీలగా నేర్చుకోగలిగాడు.

అతిచిన్న వయసులోనే తమిళ భాషపై ప్రావీణ్యత సంపాదించాడు. ఆరు నుంచి ఎనిమిదేళ్ల వయసులోనే అక్రమ్ భాషా ప్రావీణ్యం కోసం చేసిన తపన 50 భాషలు నేర్చుకునేలా చేసింది. రెండేళ్లలో 50 భాషలు ఎలా నేర్చుకోవడం ఎలా సాధ్యం అనే సందేహం రాక తప్పదు. కానీ నేర్చుకోవడం సాధ్యమే. వివిధ భాషలలో కమ్యూనికేట్ చేసే ఓమ్నిగ్లోట్ లాంగ్వేజ్‌పై ఆధారపడి పట్టుదలతో పలు భాషలు నేర్చుకున్నాడు. అతని దృఢ సంకల్పం కారణంగా కేవలం ఎనిమిదేళ్ల వయసులోనే అతి పిన్న వయస్కుడైన బహుభాషా టైపిస్ట్‌గా తొలి ప్రపంచ రికార్డు సృష్టించాడు. భాషా ప్రావీణ్యం కోసం మరింత పట్టుదలతో ప్రయత్నించి, 10 ఏళ్ల వయసులో అక్రమ్ గంట వ్యవధిలోనే 20 భాషల్లో భారత జాతీయ గీతాన్ని రచించి రెండో ప్రపంచ రికార్డును నమోదు చేశాడు. అయినా సరే, అతడు మరిన్ని భాషలు నేర్చుకోవాలనే పట్టుదలతో ప్రయత్నించి 12 సంవత్సరాల నాటికి, 400 భాషలలో చదవడం, రాయడం, టైప్ చేయడం మొదలు పెట్టాడు. 70 మంది భాషా నిపుణులతో పోటీపడి జర్మనీలో మూడవ ప్రపంచ రికార్డును సాధించాడు. అక్రమ్‌కి పాఠం నేర్పిన గురువు ఆయన మాటల వేగానికి భాష నిపుణులు ఆశ్చర్యపోయారంటే అతని భాష ప్రావీణ్యత ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. ఒక వాక్యాన్ని మూడు నిమిషాల్లో వీలైనన్ని భాషల్లోకి అనువదించి మాట్లాడినందుకు జర్మనీ ఆయనను యంగ్ టాలెంట్ అవార్డుతో సత్కరించింది. అక్రమ్ భాష గురించి మాట్లాడుతూ 'ఎవరైనా మీతో మాతృభాషలో మాట్లాడితే, మీరు మీ హృదయంతో ప్రతిస్పందిస్తారు.. కానీ వారు ఇతర భాషల్లో మాట్లాడితే మీ మెదడుతో స్పందిస్తారు' అని అంటారు. అవును నిజమే కదా! అందుకే కొమర్రాజు లక్ష్మణరావు అన్నమాట గుర్తుకువస్తుంది మాతృభాష తల్లిపాల వంటిది.. పరభాష పోతపాల వంటిదని. అందుకే అక్రమ్ మాతృభాష అంటే 'అమ్మ'తో సమానం అని అంటాడు. అతను ఇన్ని భాషలు నేర్చుకోవడం వెనుక ప్రేరణ ఇదే. అక్రమ్ వివిధ భాషలు నేర్చుకోవడానికి ఒక సరైన ప్రణాళికను రూపొందించుకుని తప్పకుండా దాన్ని అనుసరిస్తాడు. ప్రతిరోజూ ఉదయం 5 గంటలకు నిద్రలేచి రెండు గంటలు భాషలను ప్రాక్టీస్ చేస్తూ, కామిక్ పుస్తకాలు చదవడం, సినిమాలు చూడటం ద్వారా భాషలను పునశ్చరణ చేసుకుంటాడు. ప్రతిరోజూ భాషాపరమైన పుస్తకాలు చదువుతూ భాషలో ప్రావీణ్యతను పెంపొందించుకుంటాడు. అలా నిరంతర సాధన చేయడం వల్లే ఎవరికీ సాధ్యపడనిది అక్రమ్‌కి మాత్రమే సాధ్యపడింది. అక్రమ్ ప్రావీణ్యం సాధించిన భాషల్లో తమిళం ఆయనకు ఇష్టమైన భాష. అది ఆయన మాతృభాష. 400 భాషలు నేర్చుకున్నా సరే అతనికి నచ్చిన భాష మాతృభాష. జీవితంలో అన్యభాషల అవసరం ఎంతో ఉన్నప్పటికీ, మాతృభాష మాధుర్యాన్ని మరిచిపోలేను అంటాడు అక్రమ్. తమిళనాడు రాష్ట్రంలో అక్రమ్ లాంటి భాషా ప్రేమికులు ఉండబట్టే తమిళ భాష మాట్లాడేవారి సంఖ్య నేటికీ ఏమాత్రం తగ్గలేదు. బతుకుదెరువు కోసం భాష నేర్చుకోవాలి.. కానీ మాతృభాషను మరవద్దు అంటాడు అక్రమ్.

# మిగులు భూములు లేవనడం అసంబద్ధం



భారతదేశం గ్రామీణ ఆధారిత దేశం. నూటికి 65% పైగా ప్రజలు గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్నారు. వ్యవసాయం గ్రామీణ ప్రజల జీవనాధారం. భూమి కలిగి ఉండటం రైతు కుటుంబానికి సామాజిక హోదాను కల్పిస్తుంది. 78 సంవత్సరాల 'స్వాతంత్ర్యం' తర్వాత కూడా గ్రామీణ ప్రాంతంలో భూమి లేని నిరుపేదలు అత్యధికంగా ఉన్నారు. 1970 దశకంలో ప్రజల ముఖ్యంగా గిరిజన ప్రజల పోరాటం ఫలితంగా భూమి సమస్య ప్రధాన ఎజెండాగా ముందుకు వచ్చింది. రాష్ట్రాల వారీగా భూసంస్కరణల చట్టాలు వచ్చాయి. 1972లో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో జాతీయ స్థాయిలో ఒకే సీలింగ్ విధానాన్ని రూపొందించారు. ఈ సీలింగ్ ద్వారా 67 లక్షల ఎకరాల మిగులు తేలింది. ప్రభుత్వ విధానాలు, పాలసీలపై పరిశోధన, శిక్షణ నిమిత్తం ఏర్పడిన లాల్ బహదూర్ శాస్త్రి జాతీయ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ అంచనా ప్రకారం సీలింగ్‌లో పోగా మిగులు భూమి 5 కోట్ల, 20 లక్షల ఎకరాలు ఉంటాయని అంచనా వేసింది. పాలకులు మిగులు భూమిగా ప్రకటించిన 67 లక్షల ఎకరాల్లో 20 లక్షల, 30 వేల ఎకరాలు స్వాధీనం చేసుకుని అందులో 10 లక్షల 90 వేల ఎకరాలను 50 లక్షల కుటుంబాలకు పంపిణీ చేసినట్లు జాతీయ భూసంస్కరణల కౌన్సిల్ 2008లో ప్రకటించింది. దీన్ని గమనిస్తే మిగులుగా ప్రకటించిన భూమిలో 11 లక్షల ఎకరాల లోపు మాత్రమే పేదలకు పంపిణీ చేయబడింది. దేశంలో 15 కోట్ల, 50 లక్షల ఎకరాల సాగు భూములు ఉంటే, 67 లక్షలు మాత్రమే మిగులు భూమిగా ప్రకటించటం భూసంస్కరణలు ఎంత బూటకంగా మారింది అర్థమవుతుంది. భూస్వాములు, ధనిక రైతులు బినామీల, కోర్టుల కేసుల ద్వారా తమ భూములు సీలింగ్‌లోకి రాకుండా కాపాడుకున్నారు. మిగులు భూమిలో 1.25% మాత్రమే దళితులకు, పేదలకు పంపిణీ చేయబడింది. పంపిణీ చేయబడి భూముల్లో అత్యధికం అంతకు ముందే పేదలు సాగు చేసుకుంటున్న భూములే ఉన్నాయి. శ్రీకాకుళం గిరిజన రైతాంగ పోరాటం ఫలితంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1972లో భూ సంస్కరణల చట్టం చేయబడి 1973లో అమల్లోకి వచ్చింది. భూసంస్కరణల చట్టప్రకారం మొదట 18 లక్షల ఎకరాలను మిగులు భూమిగా ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దానికి సవరణలతో కుదిస్తూ చివరికి 7.9 లక్షల ఎకరాల మిగులు భూమి ప్రకటించి అందులో 6.47 లక్షల ఎకరాలను స్వాధీనం చేసుకుని, 5.82 లక్షల ఎకరాలను లక్షా, 79 వేల మందికి పంపిణీ చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. చట్టంలో ఉన్న లొసుగులను ఉపయోగించుకొని భూస్వాములు, ధనిక రైతులు సీలింగ్‌లోకి రాకుండా తమ భూములు కాపాడుకున్నారు. భూసంస్కరణల చట్టాలవల్ల భూసంబంధాల్లో మౌలికమైన మార్పులు జరగలేదు. కొద్ది మంది వద్దే భూమి కేంద్రీకరించబడి ఉంది. 2020 జాతీయ శాంపిల్ సర్వే ప్రకారం 84%గా ఉన్న చిన్న, సన్నకారు రైతులు హెక్టార్ కన్నా తక్కువ భూమి కలిగి ఉన్నారు. వీరి వద్ద ఉన్న మొత్తం భూమి 47.3%గా ఉంది. 13.8%గా ఉన్న ధనిక రైతాంగం పంట భూమిలో 47% పైగా కలిగి ఉన్నారు. కేవలం 4.9% ఉన్న భూస్వాముల వద్ద 32% సాగు భూమి ఉంది. రాష్ట్రాలవారీగా కూడా భూకేంద్రీకరణలో వ్యత్యాసాలు ఉన్నాయి. పంజాబ్, బీహార్ రాష్ట్రాల్లో 10%గా భూస్వాముల వద్ద 80 శాతం భూమి ఉంది. తెలంగాణ, రాజస్థాన్, కర్ణాటక, రాష్ట్రాల్లో 55% భూమి 10% గా ఉన్న భూస్వాముల వద్ద ఉంది. భారతదేశంలో ఒక పెద్ద భూకామందు ఒక సన్నకారు రైతు కన్నా 45 రెట్లు భూమి కలిగి ఉన్నారు. దేశంలో ఇప్పటికీ 20 ఎకరాల పైబడి భూమి కలిగిన 93 వేల ధనిక కుటుంబాల వద్ద 4 కోట్ల, 40 లక్షల ఎకరాల భూమి ఉంది. 10 నుండి 12 ఎకరాల సీలింగ్ విధించి భూ సంస్కరణలు అమలు జరిపితే లక్షల కొద్ది భూములు పేదలకు పంపిణీచేయవచ్చు. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే 24 లక్షల ఎకరాల భూములు పేదలకు పంచవచ్చు. భూకామందుల వద్దే కాకుండా ప్రభుత్వ రంగ సంస్థల వద్ద, మత సంస్థల వద్ద లక్షలాది ఎకరాల భూమి ఉంది. 2021 నాటికి భారతదేశంలోని 51 కేంద్ర మంత్రిత్వ శాఖలు, 1160 ప్రభుత్వ రంగ సంస్థలు 15,531 చదరపు కిలోమీటర్ల భూమిపై యాజమాన్యం కలిగి ఉన్నాయి. డైరెక్టరేట్ డిఫెన్స్ ఎస్టేట్ ప్రకారం రక్షణ శాఖ 17.99 లక్షల ఎకరాల భూమి కలిగి ఉంది దేశంలో అతిపెద్ద భూయజమానులలో ఒకటిగా ఉంది. భారత రైల్వేలు 2022 నాటికి 4.86 లక్షల హెక్టార్ల భూమి కలిగి ఉంది. భారతదేశంలో అతిపెద్ద ప్రభుత్వేతర భూస్వాముల్లో కాథలిక్ చర్చ్ 17.29 కోట్ల ఎకరాల భూమి కలిగి ఉంది. వక్ఫ్ సంస్థలు 60 లక్షల ఎకరాలతో దేశంలో మూడవ అతిపెద్ద భూస్వామిగా ఉంది. ఇంకా గోద్రేజ్ పాపర్టీస్, డిఎల్ఎఫ్, ఎల్అండ్‌టి రియాల్టీ, ఇండియా బుక్స్ రియల్ ఎస్టేట్ సంస్థలు వేల ఎకరాల భూములు కలిగి ఉన్నాయి. ఇవేకాకుండా అనేక రాష్ట్రాల్లో వేలాది ఎకరాల ఆలయ భూములు ఉన్నాయి. తెలంగాణలో 91,827 ఎకరాలు, తమిళనాడులో 4.78 లక్షల ఎకరాలు, ఆంధ్రప్రదేశ్‌లో 4 లక్షల ఎకరాల హిందూ ధర్మాదాయ భూములు, కర్ణాటకలో ముజ్రాయి దేవాలయాల పేరుతో 15, 414.17 ఎకరాలు, ఒడిశాలో 13 దేవాలయాలు 12,776 ఎకరాలు, గుజరాత్ లోని సోమనాథ్ ఆలయానికి 1,700 ఎకరాలు భూములు ఉన్నాయి. ఈ వాస్తవాన్ని గ్రహిస్తే భూకేంద్రీకరణ ఎంతగా ఉంది, భూ కేంద్రీకరణను బద్దలు కొట్టాల్సిన ఆవశ్యకత అర్థమవుతుంది. దేశంలో భూసంస్కరణలు అమలు జరిపారని, భూస్వామ్య విధానం లేదని, దాని అవశేషాలు మాత్రమే ఉన్నాయని, పంచటానికి భూములు లేవని కొందరుచేస్తున్న వాదనలు వాస్తవ విరుద్ధంగా ఉన్నాయి. కొద్ది మంది వద్దే భూకేంద్రీకరణ ఉండటం, ప్రభుత్వ రంగ సంస్థల వద్ద లక్షలాది ఎకరాలు ఉండటం, మత సంస్థల ఆధీనంలో అపారంగా భూములు ఉండటం వీరికి కన్పించటం లేదు. కొత్తగా భూ పరిమితిని సవరించి, మిగులు భూములను స్వాధీనం చేసుకుని, ప్రభుత్వరంగ సంస్థలకు అవసరం మేరకే భూకేటాయింపు చేసి, మతసంస్థల వద్ద ఉన్న భూములను స్వాధీనం చేసుకుని భూపంపిణీ చేయగలిగినప్పుడే పేదలకు భూమి లభిస్తుంది. కేంద్ర, రాష్ట్ర పాలకులు ఇలాంటి విధానాలు అమలు జరపకుండా, ప్రభుత్వ సంస్థల ఆధీనంలో ఉన్న భూములను దేశ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టబెడుతున్నాయి. పాలకుల విధానాలకు వ్యతిరేకంగా గ్రామీణ పేదలు భూమి కోసం సంఘటితం కావాలి.

# త్యాగాలకు మకిలి అంటదు

'జీవించడానికి ఒక కారణం వుండాలి, మరణించడానికి ఒక విలువ వుండాలి' అంటారు అంబేద్కర్. ప్రపంచ చరిత్ర ప్రతి పుటలోనూ దేశం కోసం, జాతి విముక్తి కోసం చేసిన ప్రాణ త్యాగాలు మన కళ్ల ముందు కదలాడతాయి. స్ఫూర్తివంతమైన పోరాటాలతో త్యాగానికి పర్యాయ పదంగా నిలిచి, తమ జీవితాలను చరితార్థం చేసుకున్న వారు అనేకం. భారతదేశ స్వాతంత్ర్యం దాని నిజమైన వారసుల అసాధారణ ధైర్యం, తెగువ, నిస్వార్థతకు నివాళిగా నిలుస్తుంది. 'త్యాగాలు చరిత్ర పుటల్ని వెలిగించే దీపస్తంభాలు' అంటారో రచయిత. తన చివరి శ్వాస వరకూ దేశ సేవకే అంకితమైన సైనికులు, స్వాతంత్ర్యం కోసం ఉరిశిక్షను ధైర్యంగా ఎదుర్కొన్న యువకులు, సమాజం కోసం తమ మేధస్సును కొవ్వొత్తిలా కరిగించిన నాయకులు వీరి చరిత్రలు, చరిత్రలో వీరి జ్ఞాపకాలు మనకు త్యాగం అంటే ఏమిటో నేర్పుతాయి. 'దేశం కోసం ప్రాణాలు అర్పించినవారు చనిపోలేదు, మనం వారి త్యాగాలను మరచినప్పుడే వారు నిజంగా చనిపోతారు' అంటారు అమెరికన్ రచయిత లారెన్స్ బిన్యాన్ తన 'ఫర్ ద ఫాలెన్' అనే కవితలో. బ్రిటిష్ వలసవాదానికి వ్యతిరేకంగా సాగిన అచంచల పోరాట స్ఫూర్తే భారతదేశ సార్వభౌమత్వాన్ని నేటికీ కాపాడుతోంది. 'జీవితం కన్నా విలువైనది దేశం' అన్న భావనను నకిలీ దేశభక్తి మసకబార్చే ప్రయత్నం పెద్దఎత్తున చేస్తోంది. దేశభక్తి ఒక జీవన విధానంగా కాక, ఒక ప్రచార బ్రాండ్‌గా మారిపోయింది. త్యాగమనే పదం ఒకప్పుడు పవిత్ర గ్రంథంలా భావించబడేది. దేశం కోసం, జాతికోసం ప్రాణాలు అర్పించినవారు, స్వార్థాలను త్యజించి సత్యం కోసం పోరాడినవారు త్యాగానికి పర్యాయపదంగా నిలిచారు. గాంధీజీ నుంచి గోపాలకృష్ణ గోఖలే వరకు, అల్లూరి నుంచి భగత్‌సింగ్ వరకూ అనేకుల జీవితాల బలిదానం ఈ దేశానికి స్వేచ్ఛనిచ్చింది. నేడు త్యాగం యొక్క అసలు అర్థాన్ని వక్రీకరిస్తూ, సత్యానికి మసిపూస్తూ నకిలీ నిర్వచనాలను వల్లెవేస్తున్నారు. తాజాగా భారత ప్రధాని స్వాతంత్ర్య దినోత్సవంనాడు ఎర్రకోట నుంచి కాషాయోపనిషత్తులను వల్లించారు. గాంధీజీ హత్య తర్వాత నిషేధించబడిన ఆర్ఎస్ఎస్‌కు, ఈ హత్య కుట్ర కేసులో విచారణకు గురైన వి.డి.సావర్కర్‌కు స్వాతంత్ర్యం మాతృకను కట్టబెట్టాలనుకునే వారి ప్రయత్నం.. చరిత్రను తిరస్కరించడమే. స్వాతంత్ర్య పోరాటాన్ని అవమానించడానికి, బ్రిటిష్ వారికి సేవ చేసిన వారిని, ఆర్ఎస్ఎస్‌ను కీర్తించడానికి ఎర్రకోటను వేదికగా చేసుకున్నారు ప్రధాని. కేంద్ర పెట్రోలియం మంత్రి అయితే, తమ శాఖ శుభాకాంక్షల కార్డులో గాంధీజీ ఫొటో కంటే, సావర్కర్ ఫొటోను ప్రముఖంగా ముద్రించారు. ఇవన్నీ కలిపి చూస్తే.. ఇదంతా పెద్ద కుట్రలో భాగమనే అర్థమౌతుంది. భారతీయులంతా కుల, మత, ప్రాంత, భాషలకు అతీతంగా జాతీయ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొంటే, ఆ సమయంలో ఆర్ఎస్ఎస్ దేశద్రోహుల పాత్ర పోషించింది. భిన్నత్వంలో ఏకత్వాన్ని నిలబెట్టే జాతీయవాదానికి బదులుగా, మెజారిటీ మతతత్వమైన హిందూత్వ జాతీయవాదాన్ని సమర్థించారు. ఇది జాతీయోద్యమ స్ఫూర్తిని, స్వాతంత్ర్యోద్యమ చరిత్రను కించపరచడమే అవుతుంది. స్వాతంత్ర్య పోరాటంలోని అన్ని దశల్లోనూ దూరంగా వున్న ఆర్ఎస్ఎస్, ఇప్పుడు జాతీయోద్యమంలో కూడా తన పాత్ర వుందని నిరూపించుకోడానికి తప్పుడు కథనాలను వండి వార్చడంలో నిమగ్నమైవుంది. భారతదేశ గొప్ప స్వాతంత్ర్య పోరాట చరిత్ర- అమానవీయ మతతత్వ భావాజాలాన్ని మోసేవారిది కాదు. గాంధీజీ, భగత్‌సింగ్ వంటి వారి త్యాగాలతో నిర్మితమైన భారతీయ చరిత్రను తుడిచివేయాలనుకునే ఏ చర్యనైనా దేశం సమైక్యంగా ఎదుర్కోవాలి. రాజ్యాంగానికి బదులు మనుస్మృతిని అమలు చేయాలనుకునే వారి కుట్రలను తిప్పికొట్టాలి. 'నేను బలి కావడానికి సిద్ధంగా ఉన్నాను, ఎందుకంటే నా దేశం స్వేచ్ఛగా శ్వాసించాలి' అంటాడు భగత్‌సింగ్. ఇలాంటి త్యాగాలకు కొత్త నిర్వచనాలు కట్టాల్సిన అవసరం లేదు. త్యాగాలకు మకిలి అంటదు, నిప్పుకు చెదలు పట్టదు. త్యాగమూ అంతే. అది సమాజానికి ఒక శాశ్వత స్ఫూర్తి. ఈ విలువైన వారసత్వాన్ని కాపాడుకోవడం మన కర్తవ్యం. 'జీవించడం అంటే ఇతరుల కోసం జీవించడం' అన్న స్వామి వివేకానంద మాటలు నిజమైన త్యాగానికి సరైన నిర్వచనం.



# గ్యాడ్జెట్స్?:

## ఫుట్ మసాజర్.. దీంతో కండరాలు.. మెడ నొప్పులు ఇట్టే తగ్గుతాయి..




రెగ్యులర్?గా వాకింగ్? చేసేవాళ్లకు అప్పుడప్పుడు పాదాల్లో నొప్పి వస్తుంటుంది. అలాంటప్పుడు దీనిపై కాసేపు నిలబడితే చాలు.. నిమిషాల్లో ఉపశమనం కలుగుతుంది. మిక్సెన్? అనే కంపెనీ ఈ ఆటోమెటిక్? ఎలక్ట్రిక్ ఫుట్ మసాజర్?ని మార్కెట్?లోకి తీసుకొచ్చింది. ఇది వైబ్రేట్అవుతూ పాదాలకు వేడిని ఇస్తుంది. దానివల్ల నొప్పి తగ్గడంతోపాటు రక్త ప్రసరణ కూడా పెరుగుతుంది. వైబ్రేషన్? లెవల్?ని అడ్జస్ట్ చేసుకోవచ్చు. పాదాలు చిన్నగా ఉన్నా, పెద్దగా ఉన్నా సౌకర్యవంతంగానే ఉంటుంది. ఈ మసాజర్?లో ఈఎంఎస్? టెక్నాలజీ వాడారు. అది కండరాల నొప్పి తగ్గించడంలో సాయపడుతుంది. ఇది పోర్టబుల్? సైజులో ఉండడమే కాకుండా ఫోల్డబుల్? డిజైన్?తో వస్తుంది. మడతపెట్టుకుని ఎక్కడికైనా తీసుకెళ్లొచ్చు. ధర : రూ. 1,999

### మెడ నొప్పికి..

ఈ మధ్య కాలంలో డెస్క్ జాబ్? చేసే చాలామంది నడుము, వెన్ను నొప్పితో బాధపడుతున్నారు. గంటల తరబడి ఆఫీసుల్లో కూర్చోవడం వల్ల మెడ నొప్పి కూడా కామన్? అయిపోయింది. అలాంటి వాళ్లు ఈ మసాజర్?ని వాడితే నొప్పి నుంచి కాస్త ఉపశమనం పొందొచ్చు. ఫ్లిక్స్?పై అనే కంపెనీ ఈ మసాజర్?ని తీసుకొచ్చింది. దీంతో నడుము, భుజాలు, మెడ భాగంలో మసాజ్? చేసుకోవచ్చు. దీనికి ఆరు మసాజ్ హెడ్స్? ఉంటాయి.

మసాజ్? చేసుకునే పార్ట్?ని బట్టి మోడ్స్? మార్చుకోవాలి. మెడ నొప్పిని తగ్గించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన ప్రొఫెషనల్ మసాజర్ ఇది. ఇందులో హీట్ ఫంక్షన్ కూడా ఉంది. రెండు హీట్ కంప్రెస్ సెట్టింగ్స్? ఉన్నాయి. దీన్ని ఆన్? చేసిన 10 నిమిషాల్లో మసాజ్? పూర్తి చేసి ఆటోమెటిక్?గా ఆఫ్? అవుతుంది. ఇది రీచార్జబుల్ లిథియం-అయాన్ బ్యాటరీతో పనిచేస్తుంది. కాబట్టి ఉపయోగించిన ప్రతిసారి కరెంట్?కి ప్లగ్ చేయాల్సిన అవసరం లేదు. ఒకే చార్జ్?పై 70-80 నిమిషాల వరకు మసాజ్ చేస్తుంది. ధర : రూ. 1,499



## చిట్టి పొట్టి స్వీట్స్.. పిల్లలైనా.. పెద్దలైనా సరదాగా హ్యాపీగా తినేవి ఇవే..

సమ్మర్? హాలిడేస్? కొనసాగు తున్నాయి. అమ్మా.. ఏదన్నా తింటానికి పెట్టు.. అంటూ పిల్లలు మారాం చేస్తుంటారు. కొందరైతే బయట పదార్థాలు తీసుకొచ్చి పెడతారు. అవి ఆరోగ్యానికి అంత మంచిది కాదని తెలిసినా .. పిల్లల గోల భరించలేక బయట దొరికే చిరుతిండ్లు తప్పడం లేదు. అలా కాకుండా ఇంట్లోనే వెరైటీగా చాక్లెట్లు, లాలీపాప్, క్యాండీలను తయారు చేసుకోవచ్చు. ఇప్పుడు ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం .. . ఎంత వద్దన్నా... చాక్లెట్లు, లాలీపాప్, క్యాండీలను పిల్లలు తినకమానరు. మరి అలాంటప్పుడు, బయట మార్కెట్లో దొరికే వాటికన్నా, ఇంట్లో తయారు చేసినవి మేలు కదా. అలా ఇంట్లోనే తయారు చేస్తే పిల్లలకే కాదు... తల్లులకు కూడా థ్రిల్? గా ఉంటుంది. చేయాలని ఉన్నా... ఎలా చేయాలో తెలియకే చాలామంది ఆగిపోతారు. అలాంటివాళ్ల కోసమే ఈ రెసిపీలు. మరింకెందుకు ఆలస్యం... వెంటనే ట్రై చేయండి.

### చాకొలెట్? తయారీకి కావాల్సినవి

కొకొవా పొడి : రెండు కప్పులు
మైదా పిండి : పావుటీ స్పూన్
బట్టర్ (వెన్న) : ముప్పావు కప్పు
నీళ్లు : ఒక కప్పు
పాలు : ముప్పావు కప్పు
చక్కెర పొడి: పావు కప్పు

తయారీ విధానం: కొకొవా పొడిని బట్టర్ తో కలిపి మిక్సీలో గ్రైండ్ చేయాలి స్టవ్ వెలిగించి పెద్ద గిన్నెలో నీళ్లు వేడి చేయాలి. అందులో మరో చిన్నగిన్నె పెట్టి కొకోవా మిశ్రమాన్ని వేయాలి. రెండు, మూడు నిమిషాల వరకు కలుపుతూనే ఉండాలి. అందులో గోరువెచ్చని పాలు, చక్కెర పొడి, పిండి వేసి ఉండలు లేకుండా కలపాలి. మిశ్రమం మృదువుగా అయ్యాక చాకొలెట్ మౌల్డ్స్? లేదా ఫ్రిజ్ ఐస్? ట్రేలో వేయాలి. రెండు గంటల తర్వాత



చాకొలెట్లను బయటికి తీసి, పిల్లలకు ఇవ్వండి సంతోషంగా తింటారు.

### గమ్మీ క్యాండీ తయారీకి కావాల్సినవి

జిలటిన్? షీట్స్? (మార్కెట్లో దొరుకుతాయి): ఆరు
నీళ్లు : అర కప్పు
చక్కెర : అర కప్పు
తా జా నిమ్మరసం : ఒక టేబుల్ స్పూన్
పండ్ల రసం (ఇష్టాన్ని బట్టి పండును ఎంచుకోవచ్చు): అరకప్పు

తయారీ విధానం: జెలటిన్ షీట్లను ఐదు నిమిషాల పాటు చల్లటి నీళ్లలో నానబెట్టాలి మరోవైపు స్టవ్ వెలిగించి పాన్ పెట్టాలి. అందులో మీకు నచ్చిన పండ్ల రసం... నీళ్లు, నిమ్మరసం వేసి కలపాలి. చక్కెర కూడా వేసి మరిగించాలి. మంటను తగ్గించి, చల్లటి నీళ్లల్లోంచి.. జిలటిన్ షీట్లను తీసి అందులో వేయాలి. రెండు నిమిషాల తర్వాత స్టవ్ మీద నుంచి దింపేయాలి. మిశ్రమాన్ని ఏదైనా గిన్నెలోకి తీసుకుని ఐదారు గంటల పాటు ఫ్రిజ్ లో పెట్టాలి. ఆ పెద్దసైజు క్యాండీని నచ్చిన ఆకారం, సైజులో కట్? చేసుకోవాలి. కావాలనుకుంటే వాటిపై పల్చగా నూనె రాసి చక్కెర పొడి దొర్లించవచ్చు.

### టూటీ ఫ్రూటీ తయారీకి కావాల్సినవి

పచ్చి బొప్పాయి: అర కిలో
నీళ్లు :ఏడు కప్పులు
చక్కెర: రెండు కప్పులు
వెనిల్లా ఎసెన్స్ : ఒక టీ స్పూన్
ఫుడ్ కలర్ (ఎరుపు, ఆరు పచ్చ, పసుపు రంగు): ఒక్కోటి నాలుగు చుక్కలు

తయారీ తయారీ విధానం: పచ్చి బొప్పాయి తొక్క తీసి ముక్కలుగా తరుగాలి. తరిగిన ముక్కల్ని నాలుగు కప్పుల నీళ్లలో అయిదు నిమిషాల పాటు ఉడికించాలి. బొప్పాయి ముక్కలు మెత్తగా కాకుండా కొద్దిగా ఉడికితే చాలు ... స్టవ్ వెలిగించి పాన్? పెట్టి మిగిలిన మూడు కప్పుల నీళ్లు పోయాలి. అందులో చక్కెర వేసి కలపాలి. లేత పాకం అయ్యేవరకు... అంటే దాదాపు పదిహేను నిమిషాల వరకు కలుపుతూనే ఉండాలి. తర్వాత దాంట్లో వెనిల్లా ఎసెన్స్, సగం ఉడికిన బొప్పాయి ముక్కలు వేయాలి. కొద్ది సేప య్యాక ముక్కలను మూడు విడివిడి గిన్నెలో తీసుకొని, ఒక్కోదాంట్లో ఒక్కో ఫుడ్ కలర్ వేయాలి. వాటిని పన్నెండు గంటలు అరబెట్టాలి. పిల్లలు, పెద్దలు.. ఎంతగానో ఇష్టపడే టూటీ ఫ్రేట్? రెడీ...



### లాలీపాప్? తయారీకి కావాల్సినవి

చక్కెర :ఒక కప్పు
కార్న్ సిరప్? (మార్కెట్లో దొరుకుతుంది) -:అర కప్పు,
నీళ్లు :పావు కప్పు
వెనిల్లా వెసిన్స్ : ఒకటీ స్పూన్
ఫుడ్ కలర్ (నచ్చినది) : తగినంత
పుల్లలు: సరిపడ

తయారీ విధానం: ఒక గిన్నెలో చక్కెర, కార్న్ సిరప్? నీళ్లు పోసి కలపాలి. స్టవ్ వెలిగించి ఆ గిన్నెను సన్నని మంటపై పెట్టాలి. మిశ్రమం చిక్కగయ్యే వరకు కలుపుతూనే ఉండాలి. అది మరుగుతున్నప్పుడు వెనిల్లా ఎసెన్స్, ఫుడ్ కలర్ వేసి బాగా కలిపి దింపేయాలి. ఆ మిశ్రమాన్ని లాలీపాప్ మౌల్డ్స్?, లేదా కాటన్ క్లాత్ మీద వేసి, పుల్లను మధ్యలో పెట్టి కొద్దిసేపు ఫ్రిజ్? లో పెట్టాలి. నోరూరించే రంగురంగుల లాలీపాప్ ను ఎవరైనా ఇష్టపడతారు.

## గెలాక్సీ ఎస్-25 ఎడ్జ్ ప్రీ-ఆర్డర్‌లను ప్రారంభించిన సామ్‌సంగ్




భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్, ఈరోజు తమ విభాగాన్ని -నిర్వచించే గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్, సన్నని గెలాక్సీ ఎస్ సిరీస్ స్మార్ట్‌ఫోన్ కోసం ప్రీ-ఆర్డర్‌లను ప్రారంభించింది. శైలి మరియు బలాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించబడిన గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్, స్థిరమైన టైటానియం బాడీలో ప్రీమియం, ప్రో-లెవల్ పనితీరు యొక్క కొత్త సమతుల్యతను తాకుతుంది. గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ ఎస్ సిరీస్ వారసత్వాన్ని అందిస్తుంది, ఐకానిక్ గెలాక్సీ ఏఐ -ఆధారిత కెమెరాను ఏకీకృతం చేస్తుంది, సౌకర్యవంతంగా పోర్టబుల్ పరికరంలో సృజనాత్మకత యొక్క కొత్త రంగాన్ని ఆవిష్కరిస్తుంది.

అసాధారణమైన రీతిలో సొగసైన మరియు బలమైన డిజైన్

సన్నని 5.8ఎంఎం చాసిస్‌తో, స్మార్ట్‌ఫోన్ డిజైన్‌లోని దాదాపు ప్రతి అంశాన్ని పునరావిష్కరించే ఇంజనీరింగ్ యొక్క అద్భుతమైన ప్రదర్శన , గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ . దీని మెరుగైన ఫ్రేమ్ బ్రిడ్జెస్ కేవలం 163 గ్రాముల వద్ద రూపుదిద్దుకోవటంతో పాటుగా పనిచేస్తాయి, గెలాక్సీ ఎస్ సిరీస్ యొక్క ఏకీకృత డిజైన్‌కు అనుగుణంగా ఉంటూనే సన్నటి స్మార్ట్‌ఫోన్‌లను తదుపరి స్థాయికి తీసుకువెళతాయి. దాని స్ట్రీమ్‌లైన్డ్ సిల్హౌట్, అసాధారణమైన స్థిరత్వం వస్తుంది. మెరుగ్గా వంగిన అంచులు మరియు దృఢమైన టైటానియం ఫ్రేమ్ రోజువారీ ఉపయోగం కోసం శాశ్వత రక్షణను అందిస్తాయి. ఇంజనీరింగ్ స్థిరత్వంను అందించే కొత్త గ్లాస్ సిరామిక్ ఆఫరింగ్ అయిన తాజా కార్నింగ్ గొరిల్లా గ్లాస్ సిరామిక్ 2, గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ లో ముందు డిస్‌ప్లే కోసం ఉపయోగించబడుతుంది.

### పాకెట్ చేయగల 200ఎంపి కెమెరాతో శక్తివంతమైన సృజనాత్మకత

గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ యొక్క సన్నటి మరియు తేలికపాటి డిజైన్ వినియోగదారులు ఎప్పుడైనా, ఎక్కడైనా చిరస్మరణీయ క్షణాలను ఒడిసిపట్టటానికి మరియు తమ సృజనాత్మకతను వ్యక్తీకరించడానికి సహాయపడుతుంది. 200ఎంపి వైడ్ లెన్స్ గెలాక్సీ ఎస్ సిరీస్ యొక్క ఐకానిక్ కెమెరా అనుభవాన్ని మెరుగు పరుస్తుంది, నైటోగ్రఫీని కొత్త స్థాయికి తీసుకువెళుతుంది. దాని అల్ట్రా-హై రిజల్యూషన్ దీనికి తోడ్పడుతుంది, వినియోగదారులు పెద్ద పిక్సెల్ పరిమాణంతో స్పష్టమైన షాట్‌లను తీయగలుగుతూనే చక్కటి ఫోటోలను పొందుతారు. తక్కువ-కాంతి వాతావరణంలో 40% కంటే ఎక్కువ మెరుగైన ప్రకాశంతో చిత్రాలను ఇది సంగ్రహిస్తుంది. 12ఎంపి అల్ట్రా-వైడ్ సెన్సార్ ఆటోఫోకస్‌ను కలిగి ఉంది, ఇది మరింత సృజనాత్మక సౌలభ్యం కోసం స్ఫుటమైన, వివరణాత్మక మాక్రో ఫోటోగ్రఫీకి శక్తినిస్తుంది. దుస్తులు లేదా మొక్కల కోసం పదునైన



వివరాలను నిర్ధారించడం మరియు పోర్ట్రెయిట్‌లలో సహజమైన, నిజమైన స్కిన్ టోన్ వంటి ప్రో-గ్రేడ్ మెరుగుదలలతో గెలాక్సీ ఎస్ 25 కోసం మెరుగుపరచబడిన అదే ప్రోవిజువల్ ఇంజిన్ నుండి గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ ప్రయోజనం పొందుతుంది. ఆడియో ఎరేజర్ మరియు డ్రాయింగ్ అసిస్ట్ వంటి అభిమానుల-ఇష్టమైన వాటితో సహా గెలాక్సీ ఏఐ -ఆధారిత ఎడిటింగ్ ఫీచర్‌లు అన్నీ గెలాక్సీ ఎస్ 25 సిరీస్ నుండి తీసుకురాబడ్డాయి.

### అల్ట్రా-స్లిమ్ స్మార్ట్ ఫోన్ లో గరిష్ట పనితీరు నైపుణ్యంగా అందుబాటులోకి తీసుకురావటం జరిగింది

గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ అనేది గెలాక్సీ కోసం స్నాప్ డ్రాగన్ 8 ఎలైట్ మొబైల్ ప్లాట్‌ఫామ్‌తో ప్రారంభించి ప్రీమియం పనితీరును అందించడానికి నిర్మించబడింది. క్వాల్ కామ్ టెక్నాలజీస్ , ఇంక్. ద్వారా అనుకూలీ కరించబడిన, చిప్‌సెట్ గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ యొక్క ఆన్-డివైస్ ఏఐ ప్రాసెసింగ్ సామర్థ్యాలకు శక్తినిస్తుంది మరియు రోజంతా విశ్వసనీయంగా వేగవంతమైన పనితీరును అందిస్తుంది. గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ నిరంతర ఉపయోగంలో కూడా చల్లగా ఉంటుంది, ఎందుకంటే ఇది ఇప్పుడు రి కాన్ఫిగర్ చేయబడిన వాపర్ ఛాంబర్ కలిగి ఉంటుంది, అయితే స్థిరమైన రీతిలో వేడి వెదజల్లడానికి వెడల్పుగా ఉంటుంది. గెలాక్సీ ఎస్ సిరీస్ యొక్క పనితీరు ప్రమాణాలకు అనుగుణంగా, గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ ప్రోస్కేలర్‌తో అధునాతనమైన మరియు సమర్థవంతమైన ఏఐ ఇమేజ్ ప్రాసెసింగ్‌ను కలిగి ఉంది, ఇది డిస్ప్లే ఇమేజ్ స్కేలింగ్ నాణ్యతలో 40% మెరుగుదలను అందిస్తుంది, అదే సమయంలో సామ్‌సంగ్ యొక్క అనుకూలీకరించిన మొబైల్ డిజిటల్ నేచరల్ ఇమేజ్ ఇంజిన్ ను కలుపుతుంది.

### గెలాక్సీ ఏఐతో విశ్వసనీయ సహచరుడు

దాదాపు ప్రతి టచ్‌పాయింట్‌లో గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ మా అత్యంత సహజమైన మరియు సందర్భోచిత మొబైల్ ఏఐ అనుభవాలను అందిస్తుంది. వినియోగదారులు తమ వ్యక్తిగత డేటా ఎల్లప్పుడూ సురక్షితంగా ఉంటుందని మనశ్శాంతితో వ్యక్తిగతీకరించిన, మల్టీమోడల్ ఏఐ సామర్థ్యాలను పొందుతారు.

విస్తృత గెలాక్సీ ఎస్25 సిరీస్‌ను ప్రతిబింబిస్తూ, గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ బహుళ యాప్‌లలో సజావుగా పనిచేసే ఏఐ ఏజెంట్‌లను ఏకీకృతం చేస్తుంది, పనులను మరింత సులభంగా పూర్తి చేయడానికి నిజమైన ఏఐ సహచరుడిగా సహాయపడుతుంది. గెలాక్సీ ఏఐ రోజువారీ దినచర్యలతో అను సంధానించడంలో కూడా మెరుగ్గా ఉంటుంది.

నౌ బ్రీఫ్ మరియు నౌ బార్ లో ఎక్కువ సౌలభ్యం కోసం , రోజువారీ ప్రయాణం, భోజనం మరియు మరిన్నింటి సమయంలో సహాయకరమైన రిమైండర్‌ల కోసం మూడవ పక్ష యాప్ ఇంటిగ్రేషన్‌లు ఉన్నాయి. గూగుల్‌తో గెలాక్సీ యొక్క లోతైన అనుసంధానం కారణంగా, గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ జెమిని యొక్క తాజా పురోగతులను మరింత మంది వినియోగదారులకు తీసుకువస్తుంది. ఉదాహరణకు, జెమిని లైవ్ యొక్క కొత్త కెమెరా , స్క్రీన్ షేరింగ్ సామర్థ్యాలతో, వినియోగదారులు తమ స్క్రీన్‌పై లేదా తమ చుట్టూ ఉన్న ప్రపంచంలో చూసే వాటిని జెమిని లైవ్‌కు చూపించవచ్చు, అదే సమయంలో లైవ్ సంభాషణలో దానితో సంభాషించవచ్చు.

గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ లో గెలాక్సీ ఏఐ ద్వారా అందించబడే అనుభవాలు కేవలం అనుకూలమైనవి మాత్రమే కాదు, అవి గోప్యతతో రూపొందించబడ్డాయి.

పరికరంలోని ఏఐ ప్రాసెసింగ్ సామ్‌సంగ్ నాక్స్ ద్వారా డేటాను సురక్షితంగా ఉంచుతుందని నిర్ధారిస్తుంది, హైపర్-వ్యక్తిగతీకరించిన మొబైల్ అనుభవాలు గోప్యతను ఎప్పుడూ త్యాగం చేయవని నిర్ధారించుకోవడానికి సామ్‌సంగ్ యొక్క అచంచలమైన నిబద్ధతను కొనసాగిస్తుంది.

### ధర, లభ్యత మరియు ప్రీ-ఆర్డర్ ఆఫర్లు

అన్ని ప్రముఖ ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ రిటైల్ స్టోర్‌లలో నేటి నుండి గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ ప్రీ-ఆర్డర్‌ల కోసం సిద్ధంగా ఉంది. గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ ను ప్రీ-ఆర్డర్ చేసే కస్టమర్‌లు రూ. 12,000 విలువైన ఉచిత స్టోరేజ్ అప్‌గ్రేడ్‌ను అందుకుంటారు. కస్టమర్‌లు పరికరంపై 9 నెలల వరకు నో-కాస్ట్ ఈఎంఐ ని కూడా పొందవచ్చు. గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ రెండు ఆకర్షణీయమైన రంగులలో అందుబాటులో ఉంటుంది - టైటానియం సిల్వర్ మరియు టైటానియం జెట్‌బ్లాక్. గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ మరియు గెలాక్సీ ఎస్25 సిరీస్ గురించి మరింత సమాచారం కోసం ,దయచేసి Samsung.comని సంద ర్శించండి.

## ఈ పండు మార్కెట్లో కనిపిస్తే వెంటనే కొనుగోలు చేయండి.. ఎందుకంటే?



శరీరానికి అదనపు శక్తి ఇచ్చేందుకు రోజు తినే ఆహారం కాకుండా ఇతర ఆహార పదార్థాలు కూడా తీసుకోవాల్సి ఉంటుంది. వీటిలో పండ్లు అయితే శరీరానికి ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. సాధారణంగా పండ్లు తినడానికి చాలామంది ఇష్టపడరు. కానీ పండ్లలో కార్బోహైడ్రేట్లూ.. విటమిన్లు.. ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఇవి తినడం వల్ల తక్షణమే శక్తి వస్తుంది. అయితే అన్ని రకాల పనులలో కాకుండా కొన్ని రకాల్లో అధికమైన పోషకాలు ఉంటాయి. వాటిలో డ్రాగన్ ఫ్రూట్ ఒకటి. డ్రాగన్ ఫ్రూట్ చూడడానికి బాగో లేకపోయినా.. ఇందులో పోషకాలు మెండు అని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇంతకీ డ్రాగన్ ఫ్రూట్లో ఎలాంటి పోషకాలు ఉన్నాయో చూద్దాం.. ఇటీవల మార్కెట్లో





డ్రాగన్ ఫ్రూట్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఏదైనా అనారోగ్యానికి గురైతే డ్రాగన్ ఫ్రూట్ తినాలని వైద్యుల సైతం సూచిస్తున్నారు. డ్రాగన్ ఫ్రూట్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అందువల్ల అనారోగ్యానికి గురైనప్పుడు డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల తక్షణ ఎనర్జీ వస్తుంది. అంతేకాకుండా ఇందులో కెరోటిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది డెంగ్యూ, వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల నుంచి శుభవార్తలు ఉపశమనం చేసేలా సహాయపడుతుంది. డ్రాగన్ ఫ్రూట్స్ తినడం వల్ల షుగర్ లెవెల్స్ ను కంట్రోల్ లో వస్తాయి. దీనిని రెగ్యులర్గా తీసుకోవడం వ్ల గుండె కూడా మెరుగ్గా పనిచేస్తుంది. ఏదైనా అనారోగ్యానికి గురైనప్పుడు మాత్రమే కాకుండా సాధారణ సమయంలో డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల నిత్యం ఆరోగ్యంగా ఉండగలుగుతారు. ఇందులో ప్రోబయోటిక్స్ ఉండడం వల్ల జీర్ణ క్రియను పెంపొందిస్తుంది. అలాగే మలబద్ధకం సమస్య ఉన్నవారు డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల ఉపశమనం పొందవచ్చు. అంతేకాకుండా ఫ్రీ రాడికల్స్ ను పెరగనియ్యకుండా చేసి క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. దీంతో శరీరానికి ఎలాంటి అదనపు కొవ్వు చేరకుండా ఆరోగ్యంగా ఉండగలు గుతారు. డ్రాగన్ ఫ్రూట్స్ లో మెగ్నీషియం, ఐరన్ వంటి ఖనిజాలు ఉంటాయి. ఇవి పిల్లలతో పాటు మహిళలు ఎక్కువగా తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. రక్తహీనతతో బాధపడేవారు డ్రాగన్ ఫ్రూట్ ను రెగ్యులర్ గా తీసుకోవాలి. ఎముకలు బలంగా ఉండాలంటే డ్రాగన్ ఫ్రూట్ ను క్రమం తప్పకుండా తీసుకోవాలి. ప్రస్తుత కాలంలో కాలంతో సమయం లేకుండా అన్ని సమయాల్లో డ్రాగన్ ఫ్రూట్ అందుబాటులో ఉంటుంది. అయితే వీటిని కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి. నాణ్యమైన డ్రాగన్ ఫ్రూట్ మాత్రమే తీసుకోవాలి. కల్తీగా మారిన డ్రాగన్ ఫ్రూట్ తీసుకోవడం వల్ల అనేక సమస్యలు వస్తాయి. అంతేకాకుండా వీటిని కొనుగోలు చేసే సమయంలో పాడైపోయినవి ఉన్నాయా లేవా అనేది చూడాలి. కడుపు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న డ్రాగన్ ఫ్రూట్ తో పరిష్కారం చేసుకోవచ్చు. అందువల్ల ఇది మార్కెట్లో కనిపిస్తే వెంటనే కొనుగోలు చేయండి.



## రెండు పెగ్గులూ మంచిది కాదు.. క్యాన్సర్ వచ్చే అవకాశం..



: మద్యపానం హానికరం అని ఎన్నో రకాలుగా బోర్డులు కనిపించిన చాలామంది మద్యం తాగడం మారడం లేదు. ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు.. రిలాక్స్ కావడానికి మద్యం తాగుతున్నామని చాలామంది చెబుతున్నప్పటికీ ఇది తాత్కాలికంగానే ఉపశమనం ఇస్తుందని.. దీర్ఘకాలికంగా అనేక వ్యాధులకు దారితీస్తుందని ఇప్పటికే ఎంతోమంది వైద్యులు హెచ్చరిస్తున్నారు. అయితే కొంతమంది గుండె సమస్యలు లేకుండా ఉండడానికి రోజుకు రెండు పెగ్గులు వేయడం నష్టం కాదని చెప్పినా.. మరి కొందరు మాత్రం రెండు పెగ్గులు కూడా ఇబ్బందికరమే అని.. మద్యం మొత్తం మానివేయడమే చాలా బెటర్ అని చెబుతున్నారు. అయితే తాజాగా నిర్వహించిన ఓ సర్వే ప్రకారం మద్యం తాగడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఆ వివరాలు లోకి వెళ్తే.. 2025 జనవరి లో అమెరికన్ సర్జన్ జనరల్ ప్రకారం.. లక్ష వరకు గుర్తించిన క్యాన్సర్ కేసుల్లో 20000 కేసులు మద్యం ద్వారా వచ్చిన వే అని గుర్తించారు. అలాగే అంతకుముందు 2023 సంవత్సరంలో ప్రచురించిన కొన్ని అధ్యయనాల ప్రకారం 70 శాతం మంది ఆల్కహాల్ బారినపడి ఆ తరువాత క్యాన్సర్ ముప్పునకు గురైనట్లు తేలింది. తాజాగా నిర్వహించిన ఓ సర్వేలో ప్రతి ఏడాది 7.5 లక్షల మంది మద్యం తాగిన వారు క్యాన్సర్కు గురైనట్లు తేలింది. ఇందులో భారత్లో 62,000, చైనాలో 2.8 లక్షల మంది క్యాన్సర్ బారిన పడుతున్నట్లు తేలింది. మద్యం తాగడం వల్ల ఎక్కువగా రొమ్ము క్యాన్సర్, పేగు క్యాన్సర్, అన్నవాహిక సమస్యలు, కాలేయ సమస్యలు, నోటి క్యాన్సర్ వంటివి గుర్తించినట్లు కొందరు పరిశోధకులు తేల్చారు. అందువల్ల మద్యంలో ఎంతో కొంత అని అనకుండా మొత్తంగా మానివేయడమే మంచిది అని వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుత కాలంలో మద్యంలో అనేక రకాల పదార్థాలు కలుస్తున్నాయని.. ఇవి ఒక్కోసారి విషయంగా మారే ప్రమాదం ఉందని చెబుతున్నారు. అంతేకాకుండా కల్తీ మద్యం సేవించడం వల్ల ప్రాణాలకే ప్రమాదం ఉందని తెలుపుతున్నారు. మొన్నటి వరకు బ్రాండెడ్ మద్యం మంచిదనే భావన ఉండేది. కానీ ఇప్పుడు మద్యం ఏదైనా శరీరానికి హానికారమే అని తెలుపుతున్నారు. చాలామంది మానసికంగా ప్రశాంతతకు అలాగే ఒత్తిడి నుంచి దూరం కావడానికి మద్యం సేవిస్తూ ఉంటారు. అయితే మద్యానికి బదులు ప్రత్యామ్నాయంగా ఇతర అలవాట్లు చేసుకోవాలని.. అవి ఆరోగ్యకరమైనవి ఉండాలని చెబుతున్నారు. మద్యం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని అందువల్ల దీనికి దూరంగా ఉండటమే మంచిది అని చెబుతున్నారు. అయితే కొన్ని దేశాల్లో మహిళలు కూడా ఎక్కువగా మద్యం సేవిస్తున్నట్లు గుర్తించారు. ఇలా ఎక్కువగా మహిళలు మద్యం తాగిన వారిలో అధికంగా క్యాన్సర్ బారిన పడిన విషయాలు బయటకు వస్తున్నాయి. అంతేకాకుండా కొందరు సరదాగా వీకెండ్ లో తీసుకోవాలని అనుకున్న అది ముప్పుగానే పరిగణించాలని చెబుతున్నారు. అయితే ఇప్పటికే మద్యం అలవాటు ఉన్నవారు మానుకోవాలంటే మెల్లిగా దూరం కావాలని.. ఒకేసారి మద్యం మానివేయడం కూడా మంచిది కాదని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు.